ప్రజాశక్తి
గురువారం 5 జనవరి 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

'వీరసింహారెడ్డి'

ప్రీరిలీజ్‌కు బ్రేక్..

- ఒంగోలులోని ఏబిఎం గ్రౌండ్‌లో అనుమతి నిరాకరించిన పోలీసులు
- రాజకీయ జోక్యమే కారణమంటున్న బాలయ్య అభిమానులు

ప్రీరిలీజ్‌కు చేసిన ఏర్పాట్లు

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే, సినీ హీరో నందమూరి బాలకృష్ణ నటించిన వీరసింహారెడ్డి ప్రీరిలీజ్‌కు బ్రేక్‌పడింది. ఒంగోలులోని జరిపేందుకు నిర్వాహకులు భావించగా.. ఈ కార్యక్రమానికి పోలీసులు అనుమతి నిరాకరించారు. ఈ నెల 12న సినిమా రిలీజ్ కావలసి ఉండగా ప్రిరిలీజ్ వేడుకను మొదట ఒంగోలులోని పివిఆర్, మినీస్టేడియంలో అనుకోగా.. అధికారుల నుంచి అనుమతి లభించలేదు. చివరిగా ఎబియం గ్రౌండ్‌లో జరపాలని నిర్ణయించి అనుమతి కోసం దరఖాస్తు చేశారు. ఆ ప్రదేశం వారికి అనుకూలంగా ఉండటంతో అక్కడ ఏర్పాట్లు కూడా ప్రారంభించారు. పోలీసులు మాత్రం ప్రీరిలీజ్ వేడుకకు అనుమతి ఇవ్వలేమని బుధవారం నాడు చెప్పారు. వేల సంఖ్యలో అభిమానులు వస్తారని, దీంతో నగరంలో ట్రాఫిక్ సమస్యలు వస్తాయని, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని.. అందువల్ల మరెక్కడైనా శివారు ప్రాంతాలలో జరుపుకోవాలని సూచించారు. ఎబియంలో అయితే అనుమతించలేమని స్పష్టం చేశారు.

రాజకీయ జోక్యమేనా?

ప్రీరిలీజ్ కార్యక్రమానికి అభిమానులు భారీగా వస్తారంటూ.. పోలీసులు చెబుతున్నప్పటికీ నగరంలో రాజకీయ జోక్యంతోనే అనుమతి నిరాకరించారనే ప్రచారం ▶ 2లో

'ముందస్తు' ఊహాగానాలు..!

- ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చన్న సంకేతాలిస్తున్న పార్టీలు
- జిల్లా పర్యటనలో నేతలను అప్రమత్తం చేసిన చంద్రబాబు
- ప్రధాన పార్టీల నడుమ వాడివేడిగానే ఎన్నికల వ్యూహాలు

ఒంగోలులో 'గడపగడపకూ' తిరుగుతున్న బాలినేని

కొత్తపట్నంలో 'ఇదేం ఖర్మ' కార్యక్రమంలో దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చనే చర్చ తీవ్రమవుతోంది. ముందస్తు ఎన్నికలుం టాయా? కేంద్రం అందుకు సహకరిస్తుందా? ప్రభుత్వం నడుపుతున్న వైసిపి ఎత్తుగడలు ఎలా ఉండబోతున్నాయి? ప్రతిపక్ష పార్టీల వ్యూహాలు ఏమిటన్న దానిపై రాజకీయవర్గాల్లో తీవ్రచర్చ నడుస్తోంది. ఇటీవలే తెలుగుదేశం అధినేత చంద్రబాబు నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో పర్యటించారు. నేతలకు ఆయన ఇచ్చిన సంకేతాల సారాంశం ఒక్కటే.. ఎప్పుడైనా ఎన్నికలు రావచ్చని.. సిద్ధంగా ఉండాలని హితబోధ చేశారు. ముందస్తు ఎన్నికలు వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని నేతలకు సూచించారు.

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు అవసరమైన ఎత్తుగడ వ్యూహాల్లో ఉండాలని జిల్లా ముఖ్యనేతలకు సంకేతాలు ఇచ్చారు. ఎన్నికల్లో పోటీచేసే ముఖ్యనేతలకు, ఎమ్మెల్యేలకు ఈ సమాచారం ఉంది. అయితే జగన్ ముందస్తు ఎన్నికలకు పోతారా? స్థానికసంస్థల ఎన్నికల నాటి పరిస్థితి లేదా? ప్రజల్లో జోరు తగ్గుతుందా? నవరత్నాల ఫలితాలు ఆశాజనకంగా లేవా? అనే చర్చలు కూడా సాగుతున్నాయి. ముందస్తు ఎన్నికలంటే పరిస్థితి చేజారుతుందనే చెప్పాలి. అయితే పాలకపక్ష నేతల్లో మాత్రం ఇంకా అయోమయమే ఉంది. గడపగడపకూ ప్రభుత్వం పేరుతో ఇప్పటికే ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు నెలకు16 రోజులపాటు నియోజకవర్గాల్లోనే ఉన్నారు. ఒకరకంగా చెప్పాలంటే ఎన్నికల ప్రచారమే సాగుతోంది. ఇంటింటికీ ఒకసారి తిరిగాక ఎన్నికలు పెట్టినా ప్రచారంలో పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదు. అందరూ ఒకసారి ఇంటింటికీ తిరిగాక పరిస్థితి ఎలా ఉందో తేలనుంది. ఎమ్మెల్యేలకు తమ భవిష్యత్ ఏమిటో స్పష్టత రానుంది. ప్రజల నాడి కూడా తెలిసిపోతుంది. కొత్తగా పోటీ చేసేవాళ్లకు మినహాయిస్తే సీనియర్లకు పరిస్థితి ఏమిటో విదితమవుతోంది. ప్రస్తుతం పేదల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత పెద్దగా లేదనే చర్చ మాత్రం ఉంది. మధ్యతరగతి వర్గాలు, ఉద్యోగులు, పోలీసులు ప్రభుత్వం తీరు పట్ల పెదవి విరుస్తున్నారు. మరో వైపు కొత్త రాజకీయ సమీకరణలు ఎన్నికల్లో ప్రభావం చూపనున్నాయి. రాజకీయ పొత్తులపైనే ఇప్పుడు ▶ 2లో

నగరంలోని పేదలకు

మార్చి లోపు ఇళ్లస్థలాలు

- ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి వెల్లడి
- ఇళ్ల స్థలాల కొనుగోలుకు సిఎం రూ.200 కోట్లు కేటాయించారని వెల్లడి
- వైఎస్‌ఆర్ పెన్షన్ కానుక పంపిణీ

మాట్లాడుతున్న బాలినేని శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలో ఇళ్లు లేని వారందరికీ మార్చి లోపు ఇళ్లస్థలాలు ఇస్తామని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి చెప్పారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద నగరంలో నూతనంగా మంజూరు అయిన పెన్షన్‌లు, ప్రభుత్వం పెంచిన పెన్షన్ సొమ్మును బుధవారం ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పాత జిల్లా పరిషత్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. యరజర్ల వద్ద 24 వేల మందికి పట్టాలు ఇచ్చేందుకు గుర్తించిన స్థలం కోర్టు కేసుల్లో ఉన్నందున లబ్ధిదారుల కోసం ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తిస్తున్నట్లు తెలిపారు. ఈ స్థలం కొనుగోలు కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి రూ.200 కోట్లు కేటాయించారని తెలిపారు. మార్చి లోపు స్వయంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగానే నగర పేదలకు పట్టాలు పంపిణీ చేస్తామని చెప్పారు. ఇంకా అర్హులు ఉంటే వారికి కూడా ఇళ్లస్థలాలు ఇప్పిస్తామన్నారు. మానవసేవే మాధవసేవగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఒంగోలు నగరంలో ఒక్క ఇంటి పట్టా అయినా ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఒంగోలు నగరంలో కొత్తగా 659 ఫించన్‌లు మంజూరయ్యాయని తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో ఒంగోలు నగరంలో కొత్తగా 8171 పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పింఛన్లు మంజూరు చేయాలంటే జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేదన్నారు. తెలుగుదేశం పార్టీ వారికే పింఛన్లు మంజూరయ్యేవని తెలిపారు. పింఛన్లు తొలగించినట్లు తెలుగుదేశం పార్టీ వాళ్లు అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ పెన్షన్‌లకు అర్హత ఉన్న వారిని ప్రతి ఆరు నెలలకోసారి గుర్తించడంతో పాటు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏడాదీ లబ్ధిదారులకు ఇచ్చే పెన్షన్ నగదును రూ.250కు పెంచడం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నిబద్ధతకు నిదర్శనమన్నారు. కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా 9103 మందికి ఫించన్‌లు మంజూరు చేశామని తెలిపారు. జగనన్న అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టులో ఒంగోలులో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ఒంగోలు పరిసర ప్రాంతాలలో స్థలాలను గుర్తిస్తున్నామని తెలిపారు. మార్చిలో వీటిని పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పిడిసిసి బ్యాంకు చైర్మన్ మాదాసి వెంకయ్య, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటి మేయర్ వేమూరి బుజ్జి, సీనియర్ కార్పొరేటర్ ఈదర వెంకట సురేష్‌బాబు, వైసిపి జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, డిఆర్‌డిఎ పిడి బాబురావు, ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

ఒంగోలులో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

జీవో నెం.1ని రద్దు చేయాల్సిందే.. ▶ 2లో

ఉద్యోగుల, పెన్షనర్ల జీతాలు..

ఒకటో తేదీనే చెల్లించాలి

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి

మాట్లాడుతున్న మీగడ వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్ల జీతాలను ప్రతి నెలా ఒకటో తేదీన తప్పని సరిగా చెల్లించాలని పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన బుధవారం గిద్దలూరులో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, పాఠశాలలు, కళాశాలు, వివిధ ప్రాంతాల్లో గ్రాడ్యుయేట్ అభ్యర్థులను కలిశారు. విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక అసమర్థ, విధివిధానాల వల్ల ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రతి నెలా ఒకటిన జీతాలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రప్రభుత్వం ఉద్యోగుల పిఎఫ్, ఏపీజిఎల్ఐ, సిపిఎస్ డబ్బులు తన అవసరాలకు వాడుకొని.. రూ.రెండు వేల కోట్ల పిఎఫ్ బిల్లులు పెండింగ్‌లో పెట్టిందన్నారు. సిపిఎస్ ఉద్యోగులు కట్టే సిపిఎస్ డబ్బులు ఎన్ఎస్డిఎల్ డబ్బులు సంస్థకు చెల్లించకుండా ప్రభుత్వ అవసరాలకు వాడుకోవడాన్ని ఆయన ఖండించారు. ప్రభుత్వ అధికారుల ▶ 2లో

వికలాంగుల సంక్షేమానికి కృషి : కలెక్టర్

'ముందస్తు' ఊహాగానాలు.!

(మొదటిపేజీ తరువాయి)

పోటీలు, గెలుపులు ఆధారపడుతున్నాయి. తెలుగుదేశం, జనసేన కలిసి పోటీచేస్తే వైసిపి అభ్యర్థులు గట్టిగానే పోరాడక తప్పదనే చర్చ కూడా బాహాటకంగానే సాగుతోంది. ఈ రెండు పార్టీల కలయికపైనే అందరిలోనూ ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పొత్తు ఉంటుందా? లేదా? అనేదే ఇప్పుడు హాట్‌టాపిక్‌గానూ మారింది. పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేసే పనిలో అధిష్టానాలు పావులు కదుపుతున్నాయి. ఇక గడపగడపకూ ప్రభుత్వం కార్యక్రమంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు గ్రామాలు తిరుగుతున్నారు. అందుకు పోటీగా టిడిపి ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు కూడా బాదుడే బాదుడు పేరుతో ఇటీవల వరకూ కార్యక్రమాలు చేస్తూ జనంలోనే ఉన్నారు. ఇప్పుడు ఇదేంఖర్మ పేరుతో కొత్త కార్యక్రమం చేపట్టారు. ద్వితీయశ్రేణిని ఎన్నికలకు సిద్ధంగా ఉండేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గ్రామాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. కీలకనేతలు ఒకరిపై ఒకరు ఆరోపణలతోనూ కొన్ని నియోజకవర్గాల్లో రాజకీయ ఉత్కంఠ కూడా పెరుగుతోంది. ఒంగోలులో మాజీ మంత్రి బాలినేని, మాజీ ఎమ్మెల్యే దామచర్ల మధ్య వాతావరణం వాడివేడిగానే ఉంది. ఇద్దరూ తగ్గేదేలే అన్నట్లుగానే ఆరోపణలు చేసుకుంటున్నారు. ఇక ప్రభుత్వం ప్రతిపక్షాలకు ఏదో రకంగా కళ్లెం వేసేందుకు కొత్త కొత్త జీవోలు తెస్తోంది. ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరులో ఆయన పాల్గొన్న సభలో జరిగిన సంఘటనలను ఆసరాగా తీసుకుని సభలపైనే ఇపుడు నిషేధం పెట్టారు. దీనిపై అన్ని పార్టీలూ భగ్గుమంటున్నాయి. ప్రతిపక్షాల కోసమే ఈ ఆంక్షలు అనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఇలాంటి వాటి వల్ల పార్టీలను నియంత్రణ చేయడం అనేది భ్రమగానే ఉంటుంది. ప్రజాక్షేత్రంలో పోరాటమే ఎజెండాగా ఉండాలే తప్ప కుటిల యత్నాలతో జనాన్ని ఎలా గెలుస్తామనేదీ ఆలోచించాలి.

ఒకటో తేదీనే చెల్లించాలి

(మొదటిపేజీ తరువాయి)

అనాలోచిత నిర్ణయాల వల్ల నేడు ప్రమోషన్లు, బదిలీలు కోర్టు కేసుల్లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో దాదాపు 50 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయకుండా నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తోందని ప్రభుత్వానికి గుర్తు చేశారు. రాష్ట్రంలోని 60 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి అమలు మరిచారన్నారు. సిపిఎస్ రద్దు చేస్తామని ప్రకటించి.. తిరిగి సాధ్యం కాదని ప్రకటించటం దుర్మార్గమన్నారు. 2023 మార్చిలో జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. నిరుద్యోగ సమస్యలపై, సిపిఎస్ రద్దు కోసం, ఉద్యోగ, ఉపా ధ్యాయ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కషి చేస్తా నన్నారు. కార్యక్రమంలో జెవివి నాయకులు స్వరూపరెడ్డి, యుటిఎఫ్ నాయకులు రంగారెడ్డి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

'వీరసింహారెడ్డి' ప్రీరిలీజ్‌కు బ్రేక్

(మొదటిపేజీ తరువాయి)

ముమ్మరంగా జరుగుతోంది. గతంలో ఇదే ఎబియం గ్రౌండ్‌లో కాంగ్రెస్ అగ్ర నేత సోనియాగాంధీ వంటి పెద్దపెద్ద రాజకీయ నాయకుల సభలు కూడా జరిగాయి. అప్పుడు లేని ఇబ్బందులు ఇప్పుడు వస్తాయా అనే చర్చ నడుస్తోంది. ఈ అనుమతి నిరాకరణకు రాజకీయ ఒత్తిడే కారణమని బాలయ్య అభిమానులంటున్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

వికలాంగుల అభివద్ధి, సంక్షేమానికి కృషి చేస్తామని కలెక్టర్ దినేస్ కుమార్ తెలిపారు. అంధుల ఆరాధ్య దైవం లూయీ బ్రెయిలీ జయంతి బుధవారం ప్రకాశం భవనం స్పందన హాలులో బుధవారం నిర్వహించారు. తొలుత కలెక్టరేట్ ఎదురుగా ఉన్న లూయీస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమానికి వికలాంగులు, హిజ్రాలు, వయో వద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన అధ్యక్షత వహించారు. అంధులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అసోసియేషన్ నేతలు సభ దష్టికి తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వికలాంగుల సమస్యల పరిష్కారానికి ప్రతి ఆరు నెలలకొకసారి ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. గతములో ఇచ్చిన ఇళ్ళ స్థలాలను పున పరిశీలించి జగనన్న లేఅవుట్ ద్వారా అర్హులందరికీ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో నిబంధనల మేరకు ర్యాంప్ లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. జడ్పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వికలాంగులు సంక్షేమానికి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం వికలాంగులందరికి తోడూ, సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బ్రెయిలీ లిపి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఐదుగురు అంధ విద్యార్థులకు లాప్ టాప్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా కమిషనర్ శ్రీ కష్ణవేణి, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు లక్ష్మనాయక్, డిఆర్‌డిఎ పీడీ బి.బాబూరావు, గిరిజన సంక్షేమ శాఖాధికారి జగన్నాథం, మైనారిటీ సంక్షేమ శాఖాధికారి ఝాన్సీ రాణి, మైనారిటీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాకులు ధనలక్ష్మి, పాల్గొన్నారు. **యర్రగొండపాలెం** : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లూయిస్ బ్రెయిలీ జయంతి షార్ప్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ అంధ విద్యార్థులకు లూయిస్ బ్రెయిలీ చరిత్రను వివరించారు. బ్రెయిలీ ప్రత్యేక లిపిని కనిపెట్టి అంధ విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్చుకునే అవకాశం కల్పించారని కొనియాడారు. అనంతరం అంధ విద్యార్థులకు షార్ప్ సంస్థ సహకారంతో దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శేషారావు, ముత్తుజావలి ఖాన్, మందా మరియబాబు, నందగోపాల్, సాధిక్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, గురువార్జున్ పాల్గొన్నారు. **శింగరాయకొండ** : స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఆర్ఎస్) ఆవరణలోని భవిత కేంద్రంలో లూయిస్ బ్రెయిలి జయంతి నిర్వహించినారు. ఈ సందర్భంగా లైన్ఇన్‌స్పెక్టర్ పెయ్యాల సురేష్, ఉపాధ్యాయుడు పి. సుధాకర్ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ అంధుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడని కొనియాడారు. అనంతరం ఇంటర్ విద్యార్థిని పెయ్యాల గ్లోరీ జాయిసి తాను పొదుపు చేసుకున్న పాకెట్ మనీతో 15 మంది వికలాంగ విద్యార్థులు దుప్పట్లు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయుడు పి. సుధాకర్ విద్యార్థుల కోసం రూ.1000 నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రమణయ్య, స్థానిక వార్డు మెంబర్ పడిదపు రవికుమార్, ఆర్‌టిసి కండక్టర్ బ్రహ్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, షకీలా, సిఆర్‌పి కూతల వంశీ, భవిత కేంద్రం ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, శోభారాణి, వైసిపి నాయకుడు యర్రమాల సుబ్బారావు, సుబ్బారావు, ప్రమీల, ఆయా రత్న కుమారి పాల్గొన్నారు. **దర్శి :** ప్రత్యేక అవసరాలు కలిగిని విద్యార్థులను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని షేక్ కార్పొరేషన్ డైరెక్టరు డాక్టర్ ఎస్ఎం.బాషా తెలిపారు. స్థానిక భవిత కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 40 మంది విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శ్రావణ్‌కుమార్, ఎంపిడిఓ కుసుమకుమారి, ఎంఇఓ కాకర్ల రఘురామయ్య, సంఘసేవకుడు జీవిరత్నం, రిసోర్స్‌పర్సన్లు సుబ్రమణ్యం, శ్రీనివాసులు, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

బ్రెయిలీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి

విద్యార్థులకు అభినందనలు

శింగరాయకొండ : స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు పాకల హైస్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కె. శివాజీ తెలిపారు. గత నెల31న శింగరాయకొండ గవర్నమెంట్ బాలురు హైస్కూల్ నిర్వహిస్తున్న పోటీలలో ప్రతిభ కనబరిచి అండర్- 17విభాగంలో వాటుపల్లి. శ్రీను, అండర్-14 విభాగంలో రేణుమాల రాకేష్ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లి హజరత్తయ్య తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

సావిత్రిబాయి ఫూలేకు నివాళి

పొదిలి : యుటిఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలేకు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ పొదిలి డివిజన్ మహిళా కన్వీనర్ జి.తేజోవతి, యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కె.ఉమామహేశ్వరి మాట్లాడుతూ సమాజం మూఢనమ్మకాలతో కొట్టుమిట్టాడుతున్న సమయంలోనే దేశంలో స్త్రీల విద్యాభివద్ధికి ఎనలేని కషిచేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని కొని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జి.అపరంజి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి. బాల వెంకటేశ్వరు, సిపిఎస్ జిల్లా కన్వీనర్ షేక్ అబ్దుల్ హై, జమీల బేగం, హనుమాయమ్మ, సుజాత, ఫాతిమా, రమణ, గురమ్మ, జ్యోతి కుమారి, నిర్మల, విజయలక్ష్మి, దొంతు నాగలక్ష్మి, విజయలక్ష్మి, రాజకుమారి,పద్మ, గాయత్రి, పద్మజ, రాజకుమారి, ఆలియా రిజ్వాన, యుటిఎఫ్ పొదిలి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వారణాసి రెడ్డి, బాల కాశిరెడ్డి, నాగార్జున రావు, కొనకనమిట్ల ప్రధాన కార్యదర్శి గోనే శ్రీనివాసులు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు బుజ్జి బాబు, శ్రీనివాస్ రెడ్డి, నాసర్ మహమ్మద్, కాసు తిరుపతిరెడ్డి, సాని కొమ్ము సత్యనారాయణరెడ్డి, తోట శ్రీనివాసులు,శ్రీనివాస్ రెడ్డి, దేవి రెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

దావా సమను
Order-5, Rule 1 & 5 of C.P.C.
మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం. 520 / 2019

వరికూటి సుబ్బమ్మ - వాది
V/s
సిద్దే మాధవ - ప్రతివాది

టు,
సిద్దే మాధవ, తండ్రి **మాలకొండయ్య,** మాలెపాడు గ్రామం, పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు వ్యవహారంనులోని వాది, తనకు మీ వద్ద నుండి రావలసిన ప్రామిసరి నోటు బాకీని రాబట్టుకొనుటకు గాను పై దావా దాఖలు పరచగా సదరు వ్యవహారములో మీరు ప్రతివాదిగా ఉన్నారు. కనుక పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం మీకు నోటీసులు పంపించినను సదరు నోటీసులు మీకు జారీ కానందున, పై కోర్టు వారు మీకు నోటీసులు ఈ ప్రకటణ ద్వారా జారీ చేయమని పై కేసును తేది15-02-2023 నకు వాయిదా వేసియున్నారు. కావున తేది15-02-2023 దిన ఉదయం 10.30 నిముషములకు మీరు స్వయంగా కాని లేక మీ తరపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టు నందు హాజరుపడి మీరు తెల్పుకోవలసిన ఆక్షేపణలను తెల్పుకోవలెను. లేనియెడల పై కోర్టు వారు పై వాజ్యమును మీ పరోక్షమున తీర్మానించదరని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

ఇట్లు
పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
షేక్. మస్తాన్ వలి, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
వాదితరపు న్యాయవాది
కందుకూరు, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం: 8/2020
ఇన్ ఐ.ఎ 677/2019
ఇన్ ఓ.ఎస్. 185/15

నంద్యాల నరసమ్మ మరియు వగైరాలు
.... పిటీషనర్లు/వాదులు
వర్సెస్
నంద్యాల వెంకటయ్య మరియు వగైరాలు
...... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

ప్రపోజ్డ్ 8వ రెస్పాండెంట్ అడ్రసు
జక్కి గౌరీదేవి (ఆర్8)
తండ్రి: లేట్ వెంకటేశ్వర్లు, వయసు: 23 సంIIలు,
నివాసం: మిట్టమీదిపల్లి గ్రామం, రెడ్డిచెర్ల పోస్టు,
కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు గల దావా, వాదులు ప్రతివాదులు పై ఆస్థిలో భాగం కొరకు దాఖలు చేసియున్నారు. ఈ దావా నందు పై తెలిపిన ప్రపోజ్డ్ రెస్పాండెంట్/ఆర్8ని పార్టీగా యాడ్ చేయు నిమిత్తం ఐ.ఎ. నెంబర్ 8/2020 ఇన్ ఐ.ఎ నెంబర్ 677/19 ఇన్ ఓ.ఎస్ 185/2015 పిటీషనర్లు పిటిషన్‌ను కోర్టు వారి ఎదుట దాఖలు చేసియున్నారు. సదరు ఐ.ఎ.ల నందు నోటీసులు అనేక పర్యాయములు పంపిననూ సదరు 8వ ప్రపోజ్డ్ రెస్పాండెంట్ తీసుకొనక కాలాయాపన చేయుచున్నందున ఘనమైన కోర్టు వారు సదరు రెస్పాండెంట్ ఆర్8కి నోటీస్ జారీ నిమిత్తం 16/01/2023న వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ, లేక మీ నుండి సంపూర్ణ సంజాయిషీ పొందిన ప్లీడర్ ద్వారా గానీ సంజాయిషీ తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేదీ: 16/01/2023 ఇట్లు
మధిరె శ్రీరామిరెడ్డి
మొఘల్ అన్వర్‌బేగ్
అడ్వకేట్స్, మార్కాపురం
సెల్: 9440183063

పాస్ పోర్టు పోయినది.

అమృతలూరు మండలం మోపర్రు గ్రామానికి చెందిన పుసులూరి క్రాంతి కుమార్ తండ్రి ప్రకాశరావు అను నేను నా పాస్ పోర్టు జిరాక్స్ తీయించుకునేందుకు R59099352 నెంబరుగల పాస్‌పోర్టు బైక్ కవర్ పాకెట్‌లో పెట్టుకుని 26-12-2022న మోపర్రు నుండి అమృతలూరు కు బైక్ పై వెళ్ళాను. అమృతలూరు జిరాక్స్ షాపు వద్దకు వెళ్లి చూసుకున్నాక కనిపించలేదు. బైక్ కవర్ చిరిగి ఉంది. దీంతో ఎక్కడో జారిపోయిందని మార్గ మధ్యం లో వెతికాను కనిపించలేదు. నా పాస్‌పోర్టు దొరికిన వారు D-no:5-161,Moparru, (Villege) Amruthaluru (Md) Bapatla(Dt) AP. Pin: 522312. Cell: 7995595502 అడ్రస్‌కి తెలియజేయగలరు.

ఇంటి స్థలం ఒరిజినల్ డాక్యుమెంటు పోయినది

బాపట్ల జిల్లా పర్చూరు మండలం, పర్చూరు గ్రామానికి చెంన కఠారి చిన అప్పారావు S/o శ్రీరాములు కు చెందిన పర్చూరు సబ్ రిజిస్ట్రార్ పరిధిలో ఉన్న S.No 482/2007 నెంబర్ గల ఇంటి స్థలం ఒరిజినల్ డాక్యుమెంటు చీరాల నుండి పర్చూరుకు RTC బస్సులో వెళుతుండగా పోయినది. పై డాక్యుమెంటు ఎవరికైనా దొరికిన ఎడల క్రింది మా చిరునామాకు చేర్చవలసినదిగా ప్రార్థన

ఇట్లు
కఠారి చినఅప్పారావు S/o శ్రీరాములు
పర్చూరు మండలం, బాపట్ల జిల్లా.
సెల్:9866471470

జనరల్ నోటీసు
మహారాజశ్రీ ఒంగోలు ప్రధాన జిల్లా జడ్జి వారి కోర్టులో
G.W.O.P.NO. 32 /2022

(In the matter relating to minor words GOLLAPUDI VENKATESWARA GURU-RAMA SRIHAAS, age 11 years, and GOL-LAPUDI VENKATA GEERVANI SRI PRASEEDA, age 9 years, students being minor represented by their mother GOLLAPUDI SAMEERAJA)
Gollapudi Sameeraja ....Petitioner
And
1) Kota Krishna Kishore
2) Gollapudi Kamakshi ......Respondents

యిందుమూలముగా యావన్మందికి తెలియజేయున ఏమనగా పైనెంబరు పిటీషన్లోని పిటీషనరును, మైనర్లు అయినటువంటి గొల్లపూడి వెంకటేశ్వర గురురామ శ్రీహాస్, మరియు గొల్లపూడి వెంకట గీర్వాణి శ్రీ ప్రసీద అనువారలకు గార్డియన్ Recognize చేయుచూ పిటీషన్ షెడ్యూలు దాఖలా ఆస్థిని అమ్మి సదరు మైనర్లు పేరున వేరే ఆస్థిని కొనుగోలు చేయుటకు పర్మిషన్ యిప్పించమని పై పిటీషన్ దాఖలు చేయగా సదరు విషయంపై ఎవ్వరికైనా ఎలాంటి అభ్యంతరములు వున్న యెడల తేది 20-01-2023 ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకునేది. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింప బడునని తెలియజేయడమైన.

షెడ్యూలు-ఎ

ప్రకాశం జిల్లా - ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్ - ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్ - ఒంగోలు రూరల్ గ్రామం - సర్వే నెం.285/1 లో 2920 చదరపు అడుగులు, ప్లాటు నెం.4 మరియు 1825 చదరపు అడుగులు గల ప్లాటు నెం.5, మొత్తం 4745 చదపు అడుగలు ఖాళీ స్థలము,
తూర్పు: ప్లాట్ నెంబర్ 6 మరియు 7 ఈ దిశ 65 ఆలు **దక్షిణం :** ప్లాట్ నెంబర్ 5 తాలూకు నిల్వస్థలం ఈ దిశ 73 అ.లు మొత్తం 90 అడుగులు
పడమర : 40 అడుగుల రోడ్డు. ఈ దిశ 65 అ.లు.
ఉత్తరం : ప్లాటు నెం.3. ఈ దిశ 73 ఆ.లు.

షెడ్యూలు -బి

ప్లాటు నెం.103, మొదటి అంతస్తు, 1000 చదరపు అడుగులు (ప్లింత్ మరియు కామన్ ఏరియాతో కలిపి) నిర్మాణములో వున్న "సాయి శ్రీనివాస టవర్స్" అపార్టుమెంటుకు హద్దులు: -
తూర్పు, దక్షిణం, ఉత్తరం: ఓపెన్ టు స్కై
పడమర : 6.1/2 అ.లు, కారిడార్

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
బద్దిపూడి శ్రీనివాసరావు
న్యాయవాది, ఒంగోలు

చోరీ కేసులో మేనల్లుడే నిందితుడు

రూ.52.50 లక్షలు స్వాధీనం ● ఎస్‌పి మల్లికగర్గ్ వెల్లడి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి మల్లికగర్గ్

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

ఒంగోలులోని చోరీ కేసులో మేనల్లుడే నిందితుడని ఎస్‌పి మల్లికగర్గ్ తెలిపారు. ఈ కేసులో ముద్దాయి మార్కాపురానికి చెందిన బట్టు క్రాంతి కిరణ్‌ను అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 52.60 లక్షల రూపాయల స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్‌పి కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఎస్‌పి మాట్లాడారు.

ఫిర్యాది వరికుంట్ల వెంకటక్రిష్ణయ్య స్థానిక దేవుడుచెరువులో నివాసముంటూ కొత్తపట్నం జిల్లాపరిషత్ పాఠశాలలో ఇంగ్లీషు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నాడు. అతని భార్య కూడా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. వీరికి ఒక కుమార్తె. ఆమెకు వివాహమై.. నెల్లూరులో నివాసముంటున్నారు. డిసెంబర్ నెల 26న అతని భార్య, అతని తమ్ముడి వద్దకు మార్కాపురం వెళ్లింది. అతని తమ్ముడి కుమారుడు (మేనల్లుడు) ముద్దాయి క్రాంతి కిరణ్ ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖలలో సివిల్ కాంట్రాక్టులు చేస్తుంటాడు. ఇతను సుమారు 2.70 కోట్ల రూపాయల పనులు చేశారు. బిల్లులు రాక అప్పులపాలయ్యాడు. డబ్బు కోసం అవసరమైతే దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నారు.

వెంకటక్రిష్ణయ్య భార్య తన తమ్ముడి ఇంటికి వచ్చి తన వద్ద డబ్బులున్నాయని, వాటితో ఏదైనా స్థలం కొనుగోలు చేయాలని చెప్పింది. తన మేనత్త వద్ద డబ్బులున్నాయని తెలుసుకున్న క్రాంతికిరణ్ డిసెంబర్ 28న ఒంగోలుకు చేరుకొని ఒక గది అద్దెకు తీసుకొని అవకాశం కోసం చూస్తున్నాడు. ఈ లోపు చీమకుర్తికి చెందిన అతని మిత్రుడికి ఫోన్ చేసి తనకు బిల్లు డబ్బులు వస్తాయని, కారు కావాలని తెప్పించుకున్నారు. డిసెంబర్ 31న వెంకటక్రిష్ణయ్య స్కూల్‌కు వెళ్ళిన తరువాత క్రాంతికిరణ్ అక్కడకు చేరుకుని ఒక రంపం కొనుగోలు చేసి దానిద్వారా వారి ఇంటి వెనుక తలుపులు కోసి అరమారలో ఉన్న రూ.52.70 లక్షలను చోరీ చేసి కారులో కేసులో ముద్దాయిని నాలుగో తేదీ అరెస్టు చేసినట్లు ఎస్‌పి తెలిపారు. ఈ కేసులో ప్రతిభ చూసిన ఎయస్‌పి క్రైం ఎస్.వి.శ్రీధరరావు, డిఎస్‌పి యు.నాగరాజు, 1 టౌన్ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ఎం.మురళి, హెచ్‌సిలు ఎం.సాయిక్రిష్ణ, జి.విజయ్, ఖాజావలి, పిసిలు ఎం.తిరుపతయ్య, ఎం.అనిల్‌ను ఎస్‌పి అభినందించి ప్రశంశాపత్రాలు అందజేశారు.

పోలీసులమని బంగారు వ్యాపారికి టోకరా..

పోలీసులమని చెప్పి.. బంగారు వ్యాపారికి టోకరా వేసి 450 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీకి పాల్పడిన కేసులో ముద్దాయిలను అరెస్టు చేసినట్లు ఎస్‌పి మల్లికగర్గ్ తెలిపారు. వారి వద్ద నుండి రూ.17 లక్షల విలువైన 351 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. తమిళనాడు రాష్ట్రం, కోయంబత్తూరుకు చెందిన ఆర్‌డి.బాలాజీ వాశాల్ జ్యూయలరీస్ బంగారు దుకాణం నిర్వహిస్తున్నారు. ఆర్డర్లపై బంగారు ఆభరణాలు తయారుచేసి డెలివరీ ఇచ్చేందుకు చీమకుర్తి వస్తుంటారు. గతేడాది సెప్టెంబర్ 21న నగలు తయారుచేసుకొని డెలివరీ ఇచ్చేందుకు ఒంగోలుకు వచ్చారు. నగరంలోని గాంధీరోడ్‌లో డెలివరీ చేసి చీమకుర్తి వెళ్లేందుకు ఆర్‌టిసి బస్టాండ్‌కు వచ్చారు. అతను ఆర్‌టిసి పార్శిల్ సర్వీస్ వద్దకు రాగానే ఒక వ్యక్తి వచ్చి తాను పోలీస్‌నని చెప్పి నీ వద్ద గంజాయి ఉందని సమాచారం వచ్చిందని చెప్పారు. బ్యాగ్ తనిఖీ చేయాలని మా పై అధికారి వద్దకు రావాలని మరోవ్యక్తి వద్దకు తీసుకెళ్లాడు. దీంతో అతను నిజమేనని వారికి బ్యాగ్ ఇవ్వడంతో వారు దానిని తనిఖీ చేసినట్లు నటించి అందులో 450 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ చేశారు. ఆ వ్యాపారి బస్టాండ్‌లోకి వెళ్ళి చూసుకోగా అతని బంగారు ఆభరణాలు చోరీ జరిగినట్లు గుర్తించి వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ముద్దాయిని పట్టుకున్నారు. అందులో ముద్దాయిలు అనంతపురం జిల్లా, గుంతక్‌కు చెందిన షేక్.హుస్సేన్‌బాషా(లారీ క్లీనర్) కాగా బాజీఅలీతో మరో ముద్దాయి పరారీలో ఉన్నారు. ఈ కేసులో ప్రతిభ చూపిన వన్ టౌన్ సిబ్బందిని ఎస్‌పి అభినందించి.. ప్రశంసాపత్రాలు అందజేశారు.

సచివాలయాల ద్వారా ఉత్తమ సేవలు

డిజిటల్ అసిస్టెంట్లతో కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించే బాధ్యత డిజిటల్ అసిస్టెంట్లపై ఉందని జిల్లా కలెక్టర్ కె విజయకృష్ణన్ అన్నారు. సంతమాగులూరు, నగరం మండలాలలోని సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లతో బుధవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. విధి నిర్వహణలో సచివాలయాల సిబ్బంది నిర్లిప్తంగా వ్యవహరించరాదని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింటిపై కనీసం అవగాహన ఉండాలన్నారు. అలాగే ప్రభుత్వ సేవలన్నింటినీ ప్రజలకు అందించే బాధ్యత డిజిటల్ అసిస్టెంట్లపై ఉందని అన్నారు. ప్రపంచ దేశాలలో ఎక్కడాలేని విధంగా గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. ప్రజల వద్దకే పరిపాలన వ్యవస్థను తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ ఉద్దేశాన్ని గుర్తించి విధులు నిర్వహించాలన్నారు. విధి నిర్వహణలో మీ బాధ్యతలు, పరిధి తెలుసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలపై సర్వేలు చేయించి అర్హులైన వారిని గుర్తించి పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. వారితో దరఖాస్తులు నమోదు చేయించడం విస్మరించరాదన్నారు. ప్రభుత్వం నుంచి జారీచేసే జనన, మరణ, వివాహ, నివాస, కుల ధృవీకరణ పత్రాలు సకాలంలో పౌరులకు అందించాలని కలెక్టర్ తెలిపారు. విద్యుత్ బిల్లుల చెల్లింపులు సచివాలయాలలోనే జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. కొన్ని సచివాలయాలలో విద్యుత్ బిల్లులు నమోదు కాకపోవడంపై కలెక్టర్ ఆరా తీశారు. సచివాలయాలలో ఉద్యోగం పొంది ప్రజలకు సేవలందించకుండా ఏమి చేస్తున్నారని పలువురిని నిలదీశారు. మీ పనితీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు రానివ్వవద్దని అన్నారు. పౌరులతో మంచిగా మెలగాలని, మీ పనితీరు మార్చుకుని, మంచిపేరు పొందాలని సూచించారు. సకాలంలో సచివాలయాలకు చేరాలని, పనివేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. పరిపాలన వ్యవస్థ, ప్రభుత్వ సేవలన్నీ సచివాలయాల ద్వారానే జరుగుతున్నందున నిబద్ధతతో పనిచేయాలని డిజిటల్ అసిస్టెంట్లకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశమైన కలెక్టర్ విజయకృష్ణన్

కోలాహలం

- వైసిపి పర్చూరు నూతన ఇన్‌ఛార్జి ఇంట సందడి

- వందల సంఖ్యలో తరలివచ్చిన అధికారులు, పార్టీ శ్రేణులు

ప్రజాశక్తి-వేటపాలెం

చీరాల మాజీ ఎమ్మెల్యే కృష్ణమోహన్ పర్చూరు వైసిపి ఇన్‌ఛార్జిగా నియమించిన నేపథ్యంలో ఆయన ఇంట కోలాహలం నెలకొంది. వందల సంఖ్యలో పర్చూరు నియోజకవర్గ అధికారులు, పార్టీ శ్రేణులు తరలివచ్చి అభినందనలతో ముంచెత్తుతున్నారు. ఈ సందడి వేటపాలెం మండల పరిధిలోని పందిళ్లపల్లి కృష్ణమోహన్ ఇంటి వద్ద బుధవారం చోటు చోసుకొంది. యావత్తు పోలీసు యంత్రాంగం, డివిజినల్, మండల స్థాయి అధికారులు విచ్చేసి కృష్ణమోహన్‌ను పూలదండలు, బోకేలు, శాలువాలతో సత్కారించారు. కృష్ణమోహన్‌ను కలిసిన వారిలో ఇంకొల్లు సర్కిల్ సిఐ వి సూర్యనారాయణ, ఎస్ఐ నాయబ్ రసూల్, జివి చౌదరి, ఎం అనిత, చెంచు ప్రసాద్, కె అనూక్, వైస్ ఎంపిపి తుమ్మటి చలమయ్య, పర్చూరు ఎంపిడిఓ జి లక్ష్మీదేవి, ఎంఇఓ నాగేశ్వరరావు, తహశీల్దార్ పి బ్రహ్మయ్య, మెడికల్ ఆఫీసర్ నాగరాజు, చిన్నగంజాం ఇఓఆర్‌డి స్వరూపరాణి, హౌసింగ్ ఏఇ రాజశేఖర్ పలువురు ప్రముఖులు ఉన్నారు. గత రెండున్నరేళ్ల నుంచి కృష్ణమోహన్‌ను పర్చూరు ఇన్‌ఛార్జీగా కేటాయిస్తారని ప్రచారం జరుగుతూనే ఉంది. ఒక దశలో కృష్ణమోహన్ అధిష్టానం మాటను ధిక్కరించాడని, ఆయనపై ఉన్న కోర్టు కేసుల్లో బెయిల్స్ కూడా రాకుండా తెరవెనుక ముఖ్య నాయకులు చక్రం తిప్పుతున్నారని ప్రచారం ఊపందుకొంది. ఈ ప్రచారాలకు తగ్గట్టే ప్రజాక్షేత్రం నుంచి దూరంగానే ఎలాంటి శుభ కార్యక్రలకు, సన్నిహితుల బాధల్లోనూ పాలుపంచుకోకుండానే ఉన్నారు. ఎవరికి ఎలాంటి భరోసాలు ఇవ్వకుండా మౌనం వహించారు. చీరాల నియోజవర్గంలో తనతో మొదటి నుంచి సున్నితంగా మెలిగిన వారు ఒక్కొక్కరు దూరమవుతూ ప్రత్యర్థివర్గంలో చేరిపోయారు. మొదటి నుంచి ఆయన వెంట ఉన్నవారు, ఇప్పటికీ ఉన్నవారిని వేళ్ల మీద లెక్కపెట్టవచ్చు. ఈ నేపథ్యంలో మళ్లీ రాజకీయంగా కృష్ణమోహన్ నిలదొక్కుకొని పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని ఏరకంగా సాధిస్తాడో వేచిచూడాల్సి ఉంది.

చిన్నగంజాం మండల పరిషత్ కార్యాలయ సిబ్బందితో, పోలీసులతో మాట్లాడుతున్న ఆమంచి కృష్ణమోహన్

ద్రోణాదుల కాల్వలో మృతదేహం

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

గుర్తు తెలియని శవం ఎన్ఎస్‌పి కాలువలో పడి ఉండటం మండలంలో బుధవారం కలకలం సృష్టించింది. మార్టూరు ఎస్ఐ ఎస్వీ రవీంద్రారెడ్డి కథనం ప్రకారం.. మార్టూరు సమీపంలోని ద్రోణాదుల గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గరలో ఉన్న ఓబయ్య బ్రిడ్జి వద్ద ఎన్ఎస్‌పి కాలువలో పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. ఎస్ఐ రవీంద్రారెడ్డి సిబ్బందితో ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని వెలికి తీయించారు. సుమారు 30 సంవత్సరాలు వయస్సు గల యువకుడిగా గుర్తించారు. ద్రోణాదుల విఆర్వో గల్లా శివ నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతదేహం నీళ్లలో నానడం వల్ల గుర్తు పట్టలేని స్థితిలో ఉందని, మృతుడి వివరాలు తెలిసిన వారు మార్టూరు సీఐ 9490617764, ఎస్ఐ 9121102151 నంబర్లలో సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన బాపట్ల మండలం వెదుళ్లపల్లి జాతీయ రహదారిపై జరిగింది. స్థానికుల సమాచారం ప్రకారం రెండు స్కూటీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. బాపట్ల నుంచి చీరాల వెళుతున్న హేమంత్‌కు గాయాలవడంతో చికిత్స కోసం చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సంఘటనా స్థలానికి వెదుళ్లపల్లి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు: ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

పండుగల సందర్భంగా జిల్లాలో ఎవరైనా కోడిపందేలు, పేకాట, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణంలో ఇప్పటికే పేకాట, కోడి పందేలు, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే స్థావరాలను గుర్తించామన్నారు. ఆ ప్రదేశాలలో ఎప్పటికప్పుడు పోలీస్ నిఘా ఉంటుందని అన్నారు. జిల్లాలో గతంలో కోడి పందేలలో పాల్గొన్న వారిని గుర్తించి వారు మరల కోడి పందేలలో పాల్గొనకుండా రెవెన్యూ అధికారుల ఎదుట బైండోవర్ చేస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు రేపల్లె సబ్ డివిజన్ పరిధిలో 431 మందిని, బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో 112 మందిని, చీరాల సబ్ డివిజన్ పరిధిలో 102 మందిని మొత్తం జిల్లాలో ఇప్పటి వరకు 645 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో కోడి పందేలు, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని ఎస్పీ హెచ్చరించారు.

వ్యక్తి అరెస్టు.. నాటు సారా స్వాధీనం

ప్రజాశక్తి-నిజాంపట్నం

బుధవారం ఎస్ఈబి స్టేషన్ నగరం పరిధిలో ఎస్ఈబి ఇన్‌స్పెక్టర్ తన సిబ్బందితో కలిసి నిజాంపట్నం మండలం పరిసవారిపాలెం గ్రామంలో దాడులు చేసి గుడిపల్లి స్వాములు అనే వ్యక్తిని అరెస్టు చేసి 3 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకోవడం జరిగింది. తదుపరి నిజాంపట్నం మండలం ముత్తుపల్లి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుటకు గాను టోల్ ఫ్రీ నంబరు బ్యానర్‌ను ఆవిష్కరించారు. మత్తు వల్ల కలుగు అనర్థాలను సిఐ మరియు ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు తెలియపరిచి వారిని చైతన్యపరిచారు. ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఎస్ఈబి స్టేషన్ నగరం పరిధిలో కోడి పందాలు, పేకాట, గుండాట వంటి నేరాలకు పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఈబి స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న ఎస్ఈబి స్టేషన్ నగరం వారికి తెలియజేయవలసినదిగా కోరడమైనది.

పొదుపు మహిళలకు రుణాలు: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పొదుపు మహిళల జీవనోపాధికి అవసరమైన యూనిట్లను అధికారులు తక్షణమే గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ కె విజయకృష్ణన్ ఆదేశించారు. జీవనోపాధుల అభివృద్ధిపై డిఆర్‌డిఎ అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. వైఎస్ఆర్ చేయూత పథకం కింద పొదుపు మహిళలకు రుణాలు ఇప్పించాలని కలెక్టర్ కోరారు. ముఖ్యంగా పెరటికోళ్ల పెంపకం, డెయిరీఫాం, గొర్రెలు, మేకల పెంపకానికి అధికంగా రుణాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్ల జిల్లాలో 25 మండలాలు ఉండగా, ఒక్కొక్క మండల పరిధిలో 500 పెరటికోళ్ల యూనిట్లు మంజూరు చేయించాలన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా 2,500 గేదెల యూనిట్లు స్థాపించేలా చూడాలన్నారు. మేకలు, గొర్రెలు, పొటేళ్ల యూనిట్లు మరో 2,500 మంజూరు చేయించాలన్నారు. ఈ పథకాల ద్వారా మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందని కలెక్టర్ సూచించారు. యూనిట్లు సత్వరమే విడుదల చేస్తే పొదుపు మహిళలు త్వరగా లబ్ధిపొందే

జగనన్న కాలనీ గృహ నిర్మాణాలపై సంబంధిత అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

వెసులుబాటు ఉంటుందన్నారు. జనవరి మాసంలో 305 గేదెల యూనిట్లు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని అధికారులు కలెక్టరు దృష్టికి తెచ్చారు. బడుగు వికాసం పథకం కింద జిల్లాలో 625 యూనిట్లు స్థాపించాలన్నారు. 910 దరఖాస్తులు రాగా 206 మందికి వివిధ రకాల యూనిట్లు గ్రౌండింగ్ చేయడానికి బ్యాంకులు అనుమతించడంపై కలెక్టర్ ఆరా తీశారు. 45 శాతం ప్రభుత్వం రాయితీపై ప్రజలకు అవగాహన కల్పించాలని, లక్ష్యాలు నిర్దేశించుకుంటూ అధికారులు పనిచేయాలని పలు సూచనలు చేశారు. పొదుపు మహిళల ఆదాయ వనరులు పెంచడానికే ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ వివరించారు. జగనన్న కాలనీలలో లక్ష్యం మేరకు పక్కా గృహాల నిర్మాణాలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. గృహ నిర్మాణాలపై పీఆర్ ఇంజినీరింగ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఇప్పటి వరకు గృహ నిర్మాణాలు ప్రారంభించిన లబ్ధిదారులందరికీ రుణ సదుపాయం కల్పించాలన్నారు. సిమెంటు, ఇసుక, నీటికొరత రానివ్వకుండా ఇంజినీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. పునాది దిగువన ఉన్న గృహాలు లెంటిల్ దశకు చేరుకునేలా లబ్ధిదారులను చైతన్య పరచాలన్నారు. శ్లాబ్ ముగిసిన గృహాలను త్వరగా పూర్తిచేసేలా చూడాలన్నారు. గృహ నిర్మాణాలలో ప్రతివారం పురోగతి కనిపించాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఇంజినీరింగ్ అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని కలెక్టర్ పలు సూచనలు చేశారు. సమావేశంలో డిఆర్‌డిఎ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు, పిఆర్ డివిజనల్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

అభివృద్ధికి చేయూత నివ్వండి: ఎమ్మెల్యే బలరాం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

చీరాల నియోజకవర్గంలో అభివృద్ధి పనుల అమలు కోసం తగిన చేయూతనివ్వాలని చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి కోరారు. జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌కు బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కరణం బలరాం, నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ లు చీరాలలో అభివృద్ధి పనుల అమలు విషయమై కలెక్టర్‌తో చర్చించారు. నియోజకవర్గంలో పేదల పక్కా గృహాల నిర్మాణం కోసం స్థల సేకరణ జరగాల్సి ఉందని ఇందుకోసం సుమారు 30 ఎకరాలు అవసరం ఉందని అన్నారు. స్థల సేకరణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గ పరిధిలో ఎత్తిపోతల పథకాల నిర్మాణం, మరమ్మతుల కోసం ఆదేశాలతో పాటు తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు. పట్టణంలోంచి వెళుతున్న కుందేరు డ్రైన్‌లో మురుగు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో దీనికి పూడికలు తీసి రెండు వైపులా టాంక్‌బండ్‌ల నిర్మాణం జరిపి మురుగు దిగువకు పోయేలా మరమ్మతులు చేయాల్సి ఉందని తెలిపారు. ఇందుకు కావలసిన నిధుల మంజూరు కోసం ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరారు. గడప గడపకూ ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపి నిధులతో నియోజకవర్గంలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులు త్వరితంగా ప్రారంభం అయ్యేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు.

జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం

భూ సేకరణలో పరిహారం పెంచాలి

కలెక్టర్‌కు అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ వినతి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

భారత్ మాల కార్యక్రమంలో భాగంగా బెంగళూరు కడప విజయవాడ జాతీయ రహదారి 544 -జి కి సంబంధించి బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం పరిధిలో భూసేకరణ జరిగే భూములకు పరిహారం పెంచాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌తో చర్చించారు. అద్దంకి నియోజకవర్గం లోని మోదేపల్లి గ్రామం నుంచి ముప్పవరం గ్రామం వరకు సుమారు 325.000 కిలోమీటర్ల నుంచి 342.450 కిలోమీటర్ల వరకు సుమారు 17.45 కిలో మీటర్ల రహదారి నిర్మాణం కోసం 7 (కుంకుపాడు, మోదే పల్లి కొటికలపూడి, దక్షిణ అద్దంకి, ఉత్తర అద్దంకి, బొమ్మనం పాడు, ముప్పవరం) గ్రామాలలో సుమారు 232.5 హెక్టార్ల భూసేకరణ నిమిత్తం గత సంవత్సరం నవంబర్ 6 తేదీన భూసేకరణ ప్రాథమిక నోటీసు జారీ చేశారని పేర్కొన్నారు. సదరు 07 రెవెన్యూ గ్రామాలలో గుండ్లకమ్మ నది పడమర వైపున గల మోదేపల్లి గ్రామంలో ఎకరాకు రూ.2.20 లక్షలు, కుంకుపాడులో ఎకరాకు రూ.1.98 లక్షలు, కొటికలపూడి గ్రామంలో ఎకరాకు రూ.2.75 లక్షలుగా మాత్రమే సబ్ రిజిస్టర్ వారి ప్రకారం మార్కెట్ విలువ కలిగి ఉండగా బహిరంగ మార్కెట్‌లో ఎకరా ఒక్కింటికి రూ.12 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు విలువ ఉందని తెలిపారు. జాతీయ రహదారి పోతున్న దారి నుంచి ఆయా గ్రామాల రైతులు గుండ్లకమ్మ నది నుంచి రూ.5 లక్షల విలువ కలిగిన ఖరీదైన మోటార్లు పైపులైన్ ద్వారా భూములకు నీటి సరఫరా చేసుకొని పసుపు అరటి తోటలలో సాగు చేసుకుంటున్నారని, ఆ రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని అన్నారు. సదరు భూముల భూసేకరణలో కేవలం సబ్ రిజిస్ట్రార్ వారి మార్కెట్ విలువ కాక బహిరంగ మార్కెట్ విలువను పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. అదేవిధంగా గుండ్లకమ్మ నది పడమర వైపున గ్రామాలలో పైపులైన్లను యథావిధిగా ఉంచుతూ పంటల సాగుకు సదురు గ్రామాలలో వ్యవసాయ, వ్యవసాయతర రాకపోకలకు అండర్ బైపాస్‌లు నిర్మించాలని కోరినట్లు తెలిపారు. గుండ్లకమ్మ నదికి తూర్పు వైపున గల దక్షిణ అద్దంకి, ఉత్తర అద్దంకిలలో బహిరంగ మార్కెట్ విలువ ఎకరా కోటి రూపాయల నుంచి రూ.2 రెండు కోట్ల వరకు ఉందని జె.పంగులూరు మండలం ముప్పవరంలో ఎకరా రూ.25 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఉందని, రైతులకు రిజిస్ట్రేషన్ వేల్యూపై 10 రెట్లు నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. ఇటీవల మాండుస్ తుఫాన్ దాటికి దెబ్బతిన్న పంటపొలాలకు సంబంధించి ఈ-క్రాప్ నమోదు పలుచోట్ల సక్రమంగా జరగడం లేదని, ఇలాంటి చర్యలతో రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, వ్యవసాయ శాఖ అధికారులకు తగు సూచనలు ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. చిన్న చిన్న కారణాలు చూపి పింఛన్‌దారులకు ఇచ్చిన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకొని ఫించన్ పునరుద్ధరించాలని, లేకపోతే తెలుగుదేశం పార్టీ తరఫున పోరాటం చేసేందుకు వెనుకాడబోమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సింగరకొండ పాలెంలోని కొండను ఎలాంటి అనుమతులు లేకుండా ఎక్సకవేటర్‌లు పెట్టి భారీఎత్తున అక్రమ మట్టి తవ్వకాలు జరుపుతున్నారన్నారు. జగనన్న కాలనీ పేరుతో పంచాయతీ తీర్మానం చేసి ఇతర ప్రాంతాలకు మట్టి తరలిస్తున్నారని, అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామంలోని గుండ్లకమ్మ నదీ గర్భంలో ఇసుకను తోడేందుకు ఎలాంటి అనుమతులు లేకుండా డ్రెజ్జర్‌ను తీసుకువచ్చారని పేర్కొన్నారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ పరిధిలో డ్రెజ్జర్‌తో ఇసుక తవ్వకాలు చేపడితే డ్యామ్ కు ప్రమాదం పొంచి ఉండే అవకాశం ఉందని, నదీ పరివాహక ప్రాంతంలోని పంట పొలాలు కోతకు గురయ్యే అవకాశం ఉందని, కావున ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా చూడాలన్నారు. ఒకవేళ ప్రభుత్వం అనుమతించి ఇసుక తవ్వకాలు చేపడితే తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని ఎమ్మెల్యే గొట్టిపాటి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కలెక్టర్‌తో చర్చిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి

నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

సుబ్బరాయుడుకు ఎమ్మెల్యే గొట్టిపాటి నివాళి

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి ప్రజాశక్తి విలేకరి అల్లంనేని శ్రీనివాసరావు తండ్రి సుబ్బారాయుడుకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ నివాళి అర్పించారు. సుబ్బారాయుడు ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం విదితమే. బుధవారం తిమ్మాయ పాలెంలో జరిగిన సంస్మరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే రవికుమార్‌తో బాటు ప్రజాశక్తి ఎడిషన్ మేనేజర్ ఎంఎల్‌వి ప్రసాదరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బ్రెయిలీ జయంతి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

అంధుల లిపిని కనిపెట్టి వారి జీవితాలలో వెలుగులు నింపిన లూయిస్ బ్రెయిలీ 213వ జయంతిని బుధవారం అద్దేపల్లి లోని నాన్ భవిత కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఈడి ఉపాధ్యాయులు మేరీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు అనేక సదుపాయాలు కల్పించిందని అన్నారు. దీనిలో భాగంగా అద్దేపల్లిలోని ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి అన్ని విధాలా పరిచర్యలు చేపడుతున్నామని తెలిపారు. అంధుల జీవితాలలో వెలుగులు నింపిన బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని చిన్నారులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భరతుల శ్రీధర్, ఇతర ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.
ఫోటో: 02: విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే కరణం బలరాం

విద్యార్థినులు క్రీడల్లో రాణించాలి: ఎమ్మెల్యే కరణం

ప్రజాశక్తి-చీరాల

విద్యార్థినులకు చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమేనని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. పట్టణంలోని వైపి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ప్రతిభ కనబరిచి నేషనల్ క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్‌నకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం వీరిని ఎమ్మెల్యే అభినందించి బహుమతి ప్రదానం చేశారు. అలాగే జాతీయ స్థాయి పోటీలకు అస్సాంకు బయలుదేరుతున్న సందర్భంగా వారికి ఎమ్మెల్యే రూ.50 వేల నగదును అందజేశారు. చదువుతోపాటు క్రీడల్లో సత్తా చాటి కళాశాలకు, చీరాలకు మంచి పేరుప్రతిష్టలు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అదేవిధంగా జూనియర్ కళాశాలను పరిశీలించి అక్కడ జరుగుతున్న నాడు నేడు నేనులు పరిశీలించారు. కార్యక్రమంలో పురపాలక సంఘ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి: కోన

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ప్రభుత్వ విద్య బలోపేతానికి కోట్లాది రూపాయలు ప్రభుత్వం వెచ్చిస్తోందని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అడవి-2 పంచాయతీలో జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ సచివాలయం సిబ్బంది, వాలంటీర్లతో, ప్రతీ గడపకు వెళ్లి ఈ 3 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించారు.

మార్కెటింగ్ సిబ్బందిపై విచారణ

ప్రజాశక్తి -బల్లికురవ: మండలంలోని వైదన గ్రామంలో ఖరీఫ్ 2021లో వరి ధాన్యం సేకరణలో మార్కెటింగ్ సిబ్బంది బి శశిధర్ నాయక్‌పై వచ్చిన ఆరోపణలపై బుధవారం రెండో రోజు విచారణ చేపట్టారు. ఈ విచారణకు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, డిఆర్‌సి, బాపట్ల శ్రీమతి ఎం విజయనిర్మల విచారణాధికారిగా హాజరై ధాన్యం అమ్మకాలు జరిపిన రైతులను వేర్వేరుగా విచారించి స్టేట్మెంట్లు తీసుకున్నారు. రైతులు ఇచ్చిన స్టేట్మెంట్‌లననుసరించి నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. ఈ విచారణలో సహకార శాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వి ఫణి కుమార్, ఎఒ కుమారి, విఆర్ఒ యేసయ్య పాల్గొన్నారు.

6న మంత్రి ఆదిమూలపు సురేష్ వద్దకు...

వెలిగొండ నిర్వాసితుల రాయబారం

మాట్లాడుతున్న గాలి వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ప్యాకేజీ ఇచ్చే సమయానికి ఎంత మందికి అందుతుందో... ఎంత మందికి అందకుండా పోతోందోనని నిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసిత పోరాట కమిటీ కన్వీనర్ గాలి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వాసిత పోరాట కమిటీ నాయకులు బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గాలి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు కోసం నిర్వాసితులు త్యాగం చేశారన్నారు. వారి త్యాగ ఫలితంగా నేడు వెలిగొండ ప్రాజెక్టు పూర్తవుతోందన్నారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ జాబితాలో కొందరు అర్హుల పేర్లు కుంటి సాకులతో లేకపోవడం దారుణమన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్యాకేజీ దక్కాలన్నారు. పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ ఈ నెల 6న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ వద్దకు రాయబారం నడుపుతామన్నారు. అర్హత కలిగిన వారిని జాబితాలో తొలగించడంపై చర్చిస్తామన్నారు. వీలైనంత త్వరగా ప్యాకేజీ అందజేయాలని కోరుతామన్నారు. భీమవరపు సహదేవుడు మాట్లాడుతూ ప్యాకేజీ ఇచ్చే సమయం వరకూ కటాఫ్ తేదీ పొడిగించాలన్నారు. అప్పటి వరకు 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులందరికీ ప్యాకేజీ వర్తింపజేయాలన్నారు. గజిట్ ప్రకారం ఆర్అండ్ఆర్ అమలు చేయాలని కోరారు. ప్యాకేజికి అర్హులుగా ఉండి భార్య, భర్తలు ఇద్దరూ చనిపోయిన తరువాత ఆ ప్యాకేజీని వారులకు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వేల్పుల వెంకటచెన్నారెడ్డి, ఇండ్లా రామకృష్ణారెడ్డి, ఆవుల నాగిరెడ్డి, చంద్రగుంట్ల నాగేశ్వరరావు, రాజేశ్వరరెడ్డి, గంగిరెడ్డి రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు పంపిణీ చేయాలని వినతి

జగనన్న కాలనీకి ఎస్‌సి కాలనీ వాసులు చూపిస్తున్న స్థలం ఇదే

ప్రజాశక్తి- కొనకనమిట్ల

జగనన్న కాలనీ ఏర్పాటుకు ప్రభుత్వ భూమిని కేటాయించి అర్హులందరికీ పట్టాలు పంపిణీ చేయాలని కోరుతూ గార్లదిన్నె ఎస్‌సి కాలనీవాసులు తహశీల్దారు కెవిఆర్‌వి.ప్రసాద్ రావుకు విన్నవించుకున్నారు. ఎసికాలనీకి చెందిన 40మంది గార్లదిన్నె రెవెన్యూ పరిధిలోని సర్వే 296లో ఎ.17.10సెంట్ల భూమిలో అర్హులందరికీ పట్టాలు పంపిణీ చేయాలని కోరుతూ బుధవారం ఆ భూముల్లోకి వెళ్లారు. ఈ విషయం గురించి సమాచారం అందుకున్న తహశీల్దారు ప్రసాద్‌రావు ఆ భూమిని పరిశీలించారు. అది భూమి ప్రభుత్వ భూమి అని నిర్ధారించారు. 2012లో ఈ భూమి వల్ల వివాదం ఏర్పడి కొందరు కోర్టుకు వెళ్లినట్లు తెలిపారు. ఆ వివాదం ప్రస్తుతం కోర్టులో ఉందన్నారు. ఒకే ఇంట్లో రెండు,మూడు కుటుంబాలు నివసిస్తున్నందున తాము ఇబ్బందులు పడుతున్నామని, జగనన్న కాలనీలు ఏర్పాటుకు ముఖ్యమంత్రి స్థలాలు కేటాయించి అర్హులందరికీ పట్టాలు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు ఇస్తే అధికారులు నిర్లక్ష్యం చేయటం ఏమిటని కాలనీ వాసులు ప్రశ్నించారు. ప్రభుత్వ భూమి కోర్టులో ఉంటే ఆ భూమిలో ఇటీవల కొందరు పొక్లైన్‌తో పిచ్చి చెట్లు తొలగించి భూమిని చదును చేస్తుంటే మీరు ఏం చేస్తున్నారని తహశీల్దారును కాలనీ వాసులు నిలదీశారు. ప్రభుత్వ భూమిలోకి ఎవరూ వెళ్ళవద్దని, ఒక వేళ ఎవరైనా వెళితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దారు తెలిపారు. అర్హత కలిగిన వారందరూ ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అర్హులందరికీ పట్టాలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ కె.శేఖర్‌రెడ్డి, సర్వేయర్, కాలనీవాసులు సిరిపురం పిచ్చయ్య, సాల్మన్, బొమ్మ ఆశీర్వాదం, చిన్నకొండయ్య, పెద్దయేసు, పెద్దబెన్ని జోసఫ్, మేకల చిన్నయ్య, ప్రసాద్ మహేష్, మేకల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం సానుభూతిపరుడు హనుమంతు మృతి

నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-పామూరు

సిపిఎం సానుభూతి పరుడుకన్నా హనుమంతు (23) మృతి వారి కుటుంబానికి తీరని లోటని సిపిఎం మండల నాయకులు కాలే శంకర్, సిహెచ్. వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక ం రోడ్‌లో నివాసం ఉంటున్న కన్నా హనుమంతు ముఠాపని పనిచేస్తూ గుండెపోటుతో బుధవారం అక్కడక్కడే చనిపోయారు. ఈ విషయం గురించి తెలుసుకున్న ఐద్వా, సిపిఎం నాయకులు హనుమంతు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళలర్పించిన వారిలో ఐద్వా నాయకులు భానుమతి, ఖాదరున్నీసా, అంజలి, మదారమ్మ, మస్తానమ్మ, సిపిఎం నాయకులు బత్తుల నాగేశ్వం ˇరావు, షేక్ గౌస్‌బాషా కె.మాల్యాద్రి తదితరులు ఉన్నారు.

వంటశాల ప్రారంభం

హనుమంతునిపాడు : కనిగిరి మండలం పరిధిలోని నందన మారెళ్ళ ఎంపిపిఎస్ స్కూల్ వంటశాల లేక మధ్యాహ్న భోజనం తయారీకి అవస్థలు పడుతున్నారు. ఈ విషయం గురించి తెలుసుకున్న దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, హనుమంతునిపాడు జడ్‌పిటిసి దద్దాల నారాయణ వంటగది నిర్మాణానికి సాయం అందించారు. యుద్ధప్రాతిపదికన వంటశాలను నిర్మించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దద్దాల శ్రీనివాసులు బుధవారం వంటశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకష్ణ, రమణ పాల్గొన్నారు.

నూనె వెంకటసుబ్రహ్మణ్యంకు సతీవియోగం

వెంకట లక్ష్మిసుజాత (ఫైల్)

ప్రజాశక్తి-చీమకుర్తి

ప్రముఖ పారిశ్రామికవేత్త, హరిప్రియ గ్రానైట్స్ అధినేత, రామతీర్థం శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి నిత్య అన్నదాన సమాజం అధ్యక్షుడు నూనె వెంకట సుబ్రహ్మణ్యంకు సతీమణి వియోగం కలిగింది. ఆయన భార్య నూనె వెంకట లక్ష్మిసుజాత (58) అనారోగ్యంతో చికిత్స పొందుతూ చెన్నై ఆసుపత్రిలో మంగళవారం రాత్రి మృతి చెందారు. ఆమె భౌతిక కాయానికి చీమకుర్తిలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి సుజాత భౌతికకాయానికి పలువురు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, మద్దిపాడు ఎఎంసి మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి, చీమకుర్తి లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జవహర్, అధ్యక్ష, కార్యదర్శులు చలువాది బదరీ నారాయణ, చలువాది రమేష్, హరిప్రియ గ్రానైట్స్ శిద్దా నాగేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు నూనెహేమ సుందరరావు, మాజీ జడ్‌పిటిసి గోగినేని వెంకటేశ్వర్లు, గోగినేని నాగయ్య, ఆర్యవైశ్య సంఘం మండల నాయకులు చలువాది పార్ధసారథి, ఆలపాటి నరసింహారావు, బొమ్మిశెట్టి బాబూరావు, పల్లపోతు సుబ్బారావు, యుటిఎఫ్ నాయకులు ఉన్నారు.

సమస్యల పరిష్కారంలో..

నిర్లక్ష్యం వహిస్తే సహించం : అన్నా

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు

ప్రజాశక్తి - బేస్తవారి పేట

ప్రజాసమస్యలపరిష్కారంలో అధి కారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు హెచ్చరిం చారు. ఎంపిపి వేగినాటి ఓసూరా రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. సర్పంచులు అడిగిన ప్రశ్నలతో సమావేశం వాడి వేడిగా సాగింది. విద్యుత్ శాఖ సమీక్షలో తుఫాను ప్రభావంతో విద్యుత్ స్థంభాలు కొన్ని చోట్ల విరిగిపడ్డాయని వాటి స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేసేందుకు ఏం చర్యలు తీసుకున్నారని సర్పంచులు, ఎంపిటిసిలు అధికారులను ప్రశ్నించారు. ప్రజలకు బియ్యం పంపిణీ చేసే డోర్ డెలివరీ వాహనాలు సక్రమంగా పనిచేయడం లేదని అక్కపల్లె సర్పంచి సోరెడ్డి మోహన్ రెడ్డి, పిటికాయ గుళ్ల ఎంపిటిసి మల్లెల శేఖర్ రెడ్డి తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలోసర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి

కలెక్టర్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

దర్శి : జిల్లా కలెక్టరు దినేష్‌కుమార్, ఎస్‌పి మల్లిక గర్గ్‌ను దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ బుధవారం మర్యాద పూర్వకం కలిసి శాలువాతో సత్కరించారు. పుష్పగుచ్ఛంతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు తాటికొండ శ్రీనివాసరావు, సునీతబ్రహ్మానందరెడ్డి, ఉషామురళి, జడ్‌పిటిసిలు మారం వెంకటరెడ్డి, రత్నంరాజు, రాష్ట్ర డైరెక్టరు కుమ్మిత అంజిరెడ్డి,వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, గురవయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

పెద్దదోర్నాల : శింగరాయకొండ ప్రభుత్వ పాఠశాలలో గత నెల 31న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో దోర్నాల విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. అండర్-17 విభాగంలో చంటి నాయక్, రోహిత్ నాయక్, అండర్-14 విభాగంలో అఖిల్ నాయక్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయుడు తులసి నాయక్, ప్రిన్సిపల్ నాగ శేషారావు, వార్డెన్ బాలాజీ నాయక్, వైస్ ప్రిన్సిపల్ ప్రతాప్ నాయక్ బుధవారం అభినందించారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : బాలినేని

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలోని 33వ డివిజన్ జిల్లా పరిషత్ కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా..?లేదా అని ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ పెద్దిరెడ్డి నియంతకుమారి, వైసిపి నాయకులు పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నాగూర్, రషీదా తదితరులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల : సమస్యల పరిష్కారానికే గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఎదురాళ్లపాడు ఎస్‌సికాలనీ, కొత్తపల్లె గ్రామాలలో గడపగడకూ మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి గడపగడపకూ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి, జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, తహశీల్దారు ప్రసాదరావు, సర్పంచి భవాని తిరుపతిరెడ్డి, ఎంపిటిసి వెలుగొండయ్య, మాజీ సర్పంచి పందిటి రాణి, ఏసోబు, వైసిపి మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, జిల్లా , ఎస్‌సి సెల్ మండల నాయకులు కోటేశ్వరరావు, భూదాల థామస్, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ శ్రీనివాసరావు, ఎపిఎం కె.గోపాలకష్ణారెడ్డి, గనివెనపాడు సర్పంచి లక్ష్మీ, వెంకటేశ్వర్లు, నాయకులు కామసాని వెంకటేశ్వర్‌రెడ్డి, కొండారెడ్డి, కరుణయ్య శ్యాంబాబు, అంజయ్య, శ్యాంబాబు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

గిద్దలూరురూరల్ : సంక్రాంతి పండుగ సందర్భంగా రాచర్ల నియోజక వర్గ స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు జనసేన పార్టీ గిద్దలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి బెల్లంకొండ సాయిబాబు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దఢాత్వనికి తోడ్పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అలిశెట్టి వెంకటేశ్వర్లు, తిరుమలశెట్టి వెంకట్రావు, జనార్ధన్, గురుశేఖర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్యాబేజీ పంట పరిశీలన

పెద్దారవీడు : పెద్దారవీడు గ్రామ రైతులు సాగు చేసిన క్యాబేజీ పంటను కె.బుజ్జిబ్బాయి బుధవారం పరిశీలించారు. క్యాబేజీలో లద్దె పురుగు ఉనికి గుర్తించారు. లద్దెపురుగు నివారణకు తీసుకోవాల్సిన నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. రైతులు పంట మార్పిడి చేయాలన్నారు. ఎప్పుడు ఒకే రకమైన పంట సాగు చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఆదిలక్ష్మి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, కాసు వెంకట రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

యర్రగొండపాలెం : యర్రగొండపాలెంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాములను చూపి వాటిపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం అటవీ శాఖ స్నేక్ రీస్క్యూర్ మల్లికార్జున పాములు వాటి రకాలు, అవి ఉంటాయి, ఏవి పాములు విష పూరితమైనవి తదితర విషయాలను విద్యార్థులకు వివరించారు. త్రిపురాంతకం మండలం డివిఎన్ కాలనీలో పట్టుకున్న తాచు పామును విద్యార్థుల ఎదుట ప్రాంగణంలో వదిలి దాని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం అటవీ క్షేత్రాధికారి నీలకంఠరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్ నాయుడు, ఇంగ్లీష్ అధ్యాపకుడు ప్రదీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బూచేపల్లి ట్రస్టు అందజేసిన స్టడీ మెటీరియల్‌ను మున్సిపల్ ఛైర్మన్ చల్లా అంకులు చేతుల మీదుగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా చల్లా అంకులు మాట్లాడుతూ విద్యార్థులు దాతల సహకారం సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదవాలని పేర్కొన్నారు. ఎంఇఒ రవి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి బూచేపల్లి ట్రస్టు అందిస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

పొగాకు పంట పరిశీలన

టంగుటూరు : టంగుటూరు వేలం కేంద్రం పరిధిలో పొగాకు సాగు చేసి తుఫాను కారణంగా నష్టపోయిన రైతులకు రూ.10వేల వడ్డీ లేని రుణాన్ని ఇవ్వనున్నట్లు పొగాకు బోర్డు వేలం కేంద్రం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. టంగుటూరు పొగాకు బోర్డు పరిధిలోని మల్లవరప్పాడు, ఎం.నిడమలూరు, శివపురం గ్రామాలలో బోర్డు అధికారుల బందం బుధవారం పర్యటించారు. ఇటీవల తుఫాను కారణంగా దెబ్బతిన్న పొగాకు పంటలను వారు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పొగాకు రైతులు సమస్యలపై అధికారులు ముఖాముఖిగా చర్చించారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు పొగాకు బోర్డు ప్రాంతీయ కార్యాలయం అధికారులు, క్షేత్రస్థాయి అధికారులు, ఐటిసి, పిఎస్ఎస్, జిపిఐ ఒఎఫ్ఎ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. **కొండపి:** సరైన సమయంలో అంతరసేద్యం చేయడం వల్ల తోటలు ఎదుగుదలకు తోడ్పడుతుందని రైతు మిత్ర బృందం రైతులకు సూచించారు. కొండపి పొగాకు బోర్డు పరిధిలోని అనకర్ల పూడి, ముప్పరాజుపాలెం, నెన్నూరుపాడు, గుర్రపడియ, మూగచింతల, రామాయపాలెం, చౌటపాలెం, పెట్లూరు, తాటాకులపాలెం, కొండపి గ్రామాలలోని పొగాకు తోటలను, పొగాకు క్యూరింగ్‌ను ఒంగోలు పొగాకు బోర్డు ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో రైతు మిత్రబృందం పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పొగాకు బోర్డు అధికారి జె.తులసి, సీనియర్ గ్రేడింగ్ అధికారి టి.సాయికుమార్, వివిధ కంపెనీల ప్రతినిధులు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న

ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-మార్కాపురం

ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న నాయకులు, విద్యార్థులు

ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యార్థుల నుంచి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, అక్రమ ఫీజుల వసూళ్లపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. విద్యార్థులపై విద్యా సంస్థల యాజమాన్యాల వేధింపులు ఆపాలని కోరుతూ స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిహెచ్.వినోద్ మాట్లాడుతూ విద్యా సంస్థలు ఫీజుల నియంత్రణ చట్టాన్ని పాటించడం లేదన్నారు. ఇష్టానుసారంగా విద్యార్థుల కుటుంబాలపై ఆర్థిక భారాన్ని మోపుతున్నట్లు తెలిపారు. ఫీజులు చెల్లించలేదనే సాకుతో హాల్ టికెట్లను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. దీంతో విద్యార్థులు భయాందోళనకు గురవు తున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చే విద్యా దీవెనతో తమకు సంబంధం లేదని, ముందుగా ఫీజులు చెల్లించాల్సిందేనని యాజమాన్యాలు గట్టిగా పట్టుబట్టడం సరికాదన్నారు. ప్రభుత్వం ఖాతాల్లో జమ చేసిన రోజున ఫీజులు చెల్లిస్తామని చెప్పినా వినడం లేదన్నారు. ఫీజుల వసూళ్ల కోసం విద్యార్థులను అవమానపరిచే విధంగా యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల వేధింపుల నిరోధానికి సబ్ కలెక్టర్ ఓ కమిటీని నియమించాలన్నారు. ఇబ్బందులకు గురిచేసే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. స్పందించిన మార్కాపురం సబ్ కలెక్టర్ మాధవన్ విద్యార్థులతో మాట్లాడారు. విద్యా సంస్థల యాజమాన్యాలతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఎవ్వరినీ ఇబ్బంది పెట్టకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్ మాధవన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి విజయ్, నాయకులు బ్రహ్మాచారి, శ్రీనివాసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యువశక్తి బహిరంగ సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

జనసేన పార్టీ ఆధ్వర్యంలో మన యువత-మన భవిత పేరుతో ఈనెల 12న శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో నిర్వహించే యువశక్తి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ కోరారు. జన పార్టీ జిల్లా కార్యాలయంలో యువశక్తి బహిరంగసభకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రియాజ్ మాట్లాడుతూ ప్రతిఏడాది జాబ్‌క్యాలెండర్ అని చెప్పిన ముఖ్యమంత్రి తన మాట నిలబెట్టుకోలేదన్నారు. రాష్ట్రంలో యువత నిరుద్యోగ సమస్యతో కొట్టుమిట్టాడుతోందని తెలిపారు. వారి వేదనను వెలుగెత్తి చాటేందుకు జనసేన యువశక్తి సభను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈసభలో జిల్లా నలుమూలల నుంచి యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వివిధ సంఘటనలను బూచిగా చూపి ర్యాలీలు, బహిరంగ సభలను నిషేధించడం భావ్యం కాదన్నారు. సభలు, ర్యాలీలు నిషేధించడం ప్రతిపక్షాలు, ప్రజల హక్కులను హరించడమేనన్నారు. కాపులకు 5శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్రం చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సిద్ధంగా లేదన్నారు. ఇరిగేషన్‌శాఖ మంత్రి అంబటి రాంబాబు, పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ తమ శాఖల పరిధిలోని సమస్యలు పరిష్కరించకుండా జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అద్దంకి ఇన్‌ఛార్జి కంచర్ల శ్రీకృష్ణ, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్టెం ప్రసాద్, జిల్లా కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్‌ముత్యాల, రాయని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు

ప్రజాశక్తి-మార్కాపురం

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాంబాబు

కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఈ నెల 6న మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు తెలిపారు. మార్కాపురంలోని తన నివాస గృహంలో మెగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, డిఆర్‌డిఎ, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ షేక్ బాషా, ఎపిఎస్ఎస్‌డిసి అజయ్, గోపిరాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

తర్లుపాడు : తర్లుపాడు గ్రామానికి చెందిన విశ్రాంత హిందీ పండిట్ పఠాన్ మహబూబ్‌ఖాన్ 10వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులు, రోగులకు బుధవారం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రేడ్-1 హిందీ పండిట్‌గా మహబూబ్‌ఖాన్ విద్యార్థులకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ జెవి.సింధుజ, డాక్టర్ నిస్సియ నాని, డాక్టర్ ప్రతిభ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పొదిలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి తెలిపారు. నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు బుధవారం పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ఆర్ కుటుంబానికి రాష్ట్రంలో పేద, బడుగు బలహీన వర్గాల సాధక బాధలు తెలుసునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీకృష్ణ, నగర పంచాయతీ కమిషనర్ డానియల్ జోసఫ్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసుల రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, నగర పంచాయతీ అధ్యక్షురాలు షేక్ నూర్జహాన్ బేగం, ఎఎంసి మాజీ ఛైర్మన్ గుజ్జుల రమణా రెడ్డి, మాజీ జడ్‌పిటిసి సాయి రాజేశ్వరరావు, గొలమారి చెన్నారెడ్డి, కల్లం వెంకట సుబ్బారెడ్డి, జి.శ్రీను, యక్కలి శేషగిరిరావు, కొండ్రగుంట సుబ్బారావు, గూడూరి వినోద్ కుమార్ పాల్గొన్నారు. **తర్లుపాడు :** వైఎస్ఆర్ వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన తర్లుపాడు బీసీ కాలనీలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సూరెడ్డి భూలక్ష్మి, రామసుబ్బారెడ్డి, సచివాలయం కన్వీనర్ సూరెడ్డి రామసుబ్బారెడ్డి, సర్పంచి పల్లెపోగు వరాలు, ఎంపిటిసి అంకమ్మ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. **కొండపి :** నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి లబ్ది చేకూరే విధంగా ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు వేముల ప్రసాదు, ఆర్. కోటరాజు, వైసిపి మండల అధ్యక్షులు గోగినేని వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ బ్రహ్మయ్య, సర్పంచులు భువనగిరి సత్యనారాయణ, మారెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **పామూరు :** ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందాలని ఎంపిపి గంగసాని లక్ష్మి తెలిపారు. మండల పరిధిలోని బొట్లగుండూరు, కంభాలదిన్నె గ్రామాల్లో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి గంగసాని లక్ష్మి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛను తప్పనిసరిగా వస్తుందని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షురాలు పువ్వాడి వెంకట సుజాత, జడ్‌పిటిసి చప్పిడి సుబ్బయ్య, వైసిపి జిల్లా కార్యదర్శి గంగసాని హుస్సేన్‌రెడ్డి, బొట్లగుండూరు ఎంపిటిసి శ్రీనివాసులు, గట్టా భాస్కర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు. **దర్శి :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ తెలిపారు. తాళ్లూరులో మండలపరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నవరత్నాలు అమలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్, మద్దిశెట్టి రవీంద్రను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె. యువకీర్తి, ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేశ్వర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు కరిముల్లా, సర్పంచులు సుమలత, సుబ్బారావు, వలి, బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. **బేస్తవారి పేట :** పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 95 శాతం నెరవేర్చినట్లు గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో నూతన లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేగినాటి ఓసూరారెడ్డి, జడ్‌పిటిసి వెంకట్ రాజు, ఎంపిడిఒ, గ్రామ పంచాయతీ సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

తలుపుతట్టి పింఛన్లు ఇస్తున్న ప్రభుత్వం: మోపిదేవి

ప్రజాశక్తి-నగరం

అవ్వాతాతల తలుపుతట్టి మరీ పింఛన్లు ఇస్తున్న ప్రభుత్వం తమదేనని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు పేర్కొన్నారు. బుధవారం నగరం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మోపిదేవి మాట్లాడుతూ సుదీర్ఘ ప్రజా సంకల్ప పాదయాత్రలో అవ్వాతాతల వృద్ధాప్య కష్టాలు, కన్నీటి గాథలు దగ్గరుండి చూసి జగన్మోహన్‌రెడ్డి చలించిపోయారన్నారు. అందుకే జగన్ ప్రభుత్వం ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా రూ.2750 ఇస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్, సచివాలయం సిబ్బంది, అన్ని గ్రామాల వాలంటీర్లు, కొత్తగా మంజూరైన లబ్ధిదారులు, భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పంగులూరు: పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద వారికి పెన్షన్లు మంజూరు చేశామని ఏపీ శాప్ ఛైర్మన్, అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. పంగులూరులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ మండలంలో కొత్తగా 262 పింఛన్లు మంజూరు చేశామని తెలిపారు. గత ప్రభుత్వం కంటే బాగా పని చేస్తున్న జగన్‌ను ఆశీర్వదించి మళ్లీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాయని ప్రమీల, ఎంపీపీ తేళ్ల నాగమ్మ, సర్పంచి గుడిపూడి నాగేంద్రం, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు స్వయంపు సురేష్, మండల వైసీపీ కన్వీనర్ యర్రం శ్రీనివాసరెడ్డి, ఎంపిడిఓ ఎంవి రమణమూర్తి, పంగులూరు గ్రామ సెక్రటరీ లామ్ సునీత, గ్రామ సర్పంచ్‌లు, వైసిపి నాయకులు అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పింఛన్ అందజేస్తున్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు

ఫోటో రైట్ అప్. నూతన పెన్షన్లు అందజేస్తున్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు

చెరుకుపల్లి: పేద ప్రజల ఆకలి తీర్చడంలో తండ్రిని మించిన తనయుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. ఇటీవల నూతనంగా మంజూరు చేసిన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మోపిదేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రోజు గడవడం కూడా కష్టమైన వారికి నేనున్నానంటూ అమ్మ ఒడి, చేయూత, నేతన్న నేస్తం, కాపు నేస్తం, తదితర సంక్షేమ పథకాలతో పాటు ఒకటో తారీఖున పెన్షన్లు ఇంటింటికి తీసుకువెళ్లి అందజేస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. సంక్షేమ పథకాల అమలు కోసం కృషి చేస్తున్న తమ ప్రభుత్వాన్ని మరల ఆదరించాలని మోపిదేవి కోరారు. మొత్తం 419 మంది నూతన లబ్ధిదారులకు మోపిదేవి పెన్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు రత్నప్రసాద్, ఉపాధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

మేదరమెట్ల: నూతనంగా మంజూరయిన 170 పింఛన్లను లబ్ధిదారులకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వైసిపి ఇన్‌ఛార్జి బాచిన చైతన్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక పెన్షన్లను పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్‌డి శ్రీలక్ష్మి, ఎంపీపీ సాదినేని ప్రసన్నకుమారి, కన్వీనర్ సాదినేని మస్తాన్‌రావు, మండలంలోని గ్రామ సర్పంచులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నిజాంపట్నం: సంక్షేమ పథకాలు నూరు శాతం అమలు చేస్తున్నామని రాజ్యసభ సభ్యులు, మోపిదేవి వెంకటరమణ పేర్కొన్నారు. నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయం వద్ద కొత్త పెన్షన్ పంపిణీ బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడారు. అరవ గోపి గరువుపాలెం ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ మరణించగా ఆయన భార్య నళినికి ఐదు లక్షల రూపాయలు చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరనాథ్‌బాబు, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, వైస్ ఎంపీపీ టి సుబ్బారావు, చంటి, ఎంఈఓ కె హరిబాబు, తహసీల్దార్ ఎం శిరీష, ఎంపీడీఓ నర్రా నాగలక్ష్మి, యార్లగడ్డ భాగ్యలక్ష్మి మదన్, ఎంపీటీసీ నాజర్ ఖాన్, బోట్లు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కన్నా శ్రీనివాసరావు, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజ్ఞం మాజీ సర్పంచ్ జోసెఫ్, కన్నా భూశంకర్, సచివాలయం సిబ్బంది, అన్ని గ్రామాల వాలంటీర్లు, కొత్తగా మంజూరైన లబ్ధిదారులు, భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జగనన్నకు తోడుగా ఉందాం

ప్రజాశక్తి-బల్లికురవ: ప్రతి ఇంటికి తోడుగా నిలిచిన జగనన్నకు తోడుగా ఉండాలని అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. బుధవారం మండలంలోని కొమ్మినేని వారిపాలెంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెల్సుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఇంటింటికి వివరించారు. కార్యక్రమంలో కన్వీనర్ పేరయ్య, ఎంపీపీ, జడ్పీటీసీ, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న కెవిపిఎస్ నాయకులు కే శరత్ తదితరులు

ఆ దుండగులపై చర్యలు తీసుకోవాలి: కెవిపిఎస్

ప్రజాశక్తి-చెరుకుపల్లి: గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం ఈమని గ్రామంలో డిసెంబర్ 31వ తేదీన అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయాలని చూసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కుల వివక్ష పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు కే శరత్ డిమాండ్ చేశారు. డిసెంబర్ 31వ తేదీన ఈమని గ్రామంలో కొంతమంది వ్యక్తులు గోలి సోడాలు విసిరి విగ్రహాన్ని ధ్వంసం చేయాలని చూశారని, వారిపై చర్యలు తీసుకొని మరలా భవిష్యత్తులో ఇటువంటి చర్యలు జరగకుండా అంబేద్కర్ విగ్రహాల వద్ద కెమెరాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కుల వివక్ష పోరాట సమితి నాయకులు కర్ర ప్రతాప్, వినయ్ రాజు పాల్గొన్నారు.

ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల ఏవివి ఉన్నత పాఠశాలలో బుధవారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. బాపట్ల విద్యాభివర్ధిని సంఘం అధ్యక్షులు కె గంగాధర్ అధ్యక్షతన జరిగిన సభలో విద్యార్థులకు పంపిణీ చేశారు. గంగాధర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకొని అభివృద్ధిలోకి రావాలని విద్యార్థులకు సూచించారు. ప్రధానోపాధ్యాయులు ఎస్‌వి‌ఆర్‌వి ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాభివర్ధిని సభ్యులు ఎన్ దీక్షితులు, తిమ్మరాజు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్: ఇంకొల్లు భవిత విద్య వనరుల కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఎంవి సత్యనారాయణ పాల్గొన్నారు. లూయిస్ బ్రెయిలీ సేవల గురించి, అంధులకు ఆయన సేవలు ఏ విధంగా ఉపయోగపడ్డాయో వివరించారు. అనంతరం పాల్గొన్న పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి హరేరామిరెడ్డి, నక్కలపాలెం ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శివరామకృష్ణ, ఐఈడి రిసోర్స్ పర్సన్స్ వలేరు వీరయ్య, ఇవి కృష్ణారావు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం పిల్లలకు స్వీట్స్ అందించారు.

ఇంకొల్లులో 9 నుంచి నాటిక పోటీలు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఈ నెల 9వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ఇంకొల్లు బాలికోన్నత పాఠశాల ఆవరణలో ఎన్‌టిఆర్ శతజయంతి వేడుకలను పురస్కరించుకొని నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎన్‌టిఆర్ కళాపరిషత్ అధ్యక్షులు ఈదర హరిబాబు తెలిపారు. గత నెల 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరగాల్సిన పోటీలు తుఫాను కారణంగా వాయిదా వేసినట్లు తెలిపారు. సంక్రాంతి సంబరాలు కూడా శతజయంతి ఉత్సవాల్లో జరుపుతామన్నారు. ఈ మేరకు కరపత్రాన్ని అతిథులు ఆవిష్కరించారు. పనులు కూడా ప్రారంభమయ్యాయి. 9 రోజులపాటు జరిగే ఈ పోటీల్లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని హరిబాబు కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొల్లూరి నాయుడమ్మ, వై ప్రసాద్, జెట్టి వెంకటేశ్వర్లు(స్వామి), పంగులూరి హనుమయ్యచౌదరి, కరి బంగారు, కరి చలమయ్య, కరి అమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకుడు

ఆమంచికి ఇన్‌ఛార్జి పదవి.. ఇంకొల్లులో సంబరాలు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

వైసీపీ పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌ను అధిష్టానం ప్రకటించటంతో ఇంకొల్లులో సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఇంకొల్లు మండలంలోని సుబ్బారెడ్డిపాలెం సర్పంచ్ టపాసులు కాల్చారు. అనంతరం పందిళ్లపల్లిలోని ఆయన నివాసంలో మండలంలోని పలువురు నాయకులు వెళ్లి కలిశారు. కలిసిన వారిలో మాజీ సర్పంచ్ డాక్టర్ బోడాల శ్యాం సుందర్, వైసీపీ వాణిజ్య విభాగం కన్వీనర్ చిన్నిపూర్ణారావు, అమ్మిశెట్టి శ్రీనివాసరావు, సుబ్బారెడ్డిపాలెం సర్పంచ్ సురేష్‌రెడ్డి, నాగండ్ల ఉప సర్పంచ్ సోమేపల్లి శ్రీనివాసరావు, అడపా సుధాకర్‌రెడ్డి, నూతలపాటి బలరాంలతో పాటు పలువురు ఉన్నారు.

పర్చూరు: వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఆమంచి కృష్ణమోహన్‌ను పార్టీ అధిష్టానం ప్రకటించటంతో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వాహనాల్లో ఆమంచిని కలిసేందుకు వెళ్లారు. ప్రకటించిన వెంటనే పలువురు బొమ్మల సెంటర్‌లో బాణాసంచా కాల్చి అభిమానాన్ని చాటుకున్నారు. ఆమంచిని కలిసినవారిలో ఎస్‌వ జివి చౌదరి, ఎంపిడిఓ జి విజయలక్ష్మి, మాజీ ఎంపిపి కోట హరిప్రసాద్, వైస్ ఎంపిపి కోట ప్రసన్న శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కుక్కపల్లి నాగేశ్వరరావు, జిల్లా డెయిరీ మాజీ ఛైర్మన్ ఉప్పలపాటి చెంగలయ్య, దేవపల్లి సర్పంచ్ పి లాజరు, ఉపసర్పంచ్ తోకల కృష్ణమోహన్, వైసిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడమే లక్ష్యం

ప్రజాశక్తి-చీరాల

పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో శంభు ప్రియ సేవా సమితి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సమితి ప్రతినిధులు అన్నారు. బుధవారం స్థానిక కోటయ్య అనాథ వృద్ధ శరణాలయంలో శంభు ప్రియ సేవా సమితి గుంటూరు వారి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులతో పాటు, ఆశ్రమానికి అవసరమైన సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సమస్త ప్రతినిధులు లక్ష్మీనారాయణ, లక్ష్మీ సుగుణ మాట్లాడుతూ గుంటూరులో ఎన్నో అనాథ వృద్ధ శరణాలయాలు ఉన్నప్పటికీ కోటయ్య ఆశ్రమం చేస్తున్న నిస్వార్థ సేవను గుర్తించి గత కొన్ని సంవత్సరాలుగా కోటయ్య ఆశ్రమానికి నిత్యవసర సరుకులు వివిధ సామాగ్రిని అందజేస్తున్నామన్నారు. పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో శంభు ప్రియ సేవా సమితి దాతల సహకారంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పార్వతి, రామ సుబ్బారావు, శివప్రసాద్ రంగారావు, సరస్వతి దేవి, బ్రహ్మయ్య, ఉషారాణి, రాఘవరావు, ఆశ్రమ నిర్వాహకులు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిది

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

అక్షర యజ్ఞంలో తమవంతు పాత్ర పోషిస్తూ నవ సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని బాపట్ల బాపట్ల ఆర్డీఓ రవీందర్ అన్నారు. మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీబాపట్ల జిల్లా శాఖ ఆజాదీకా అమతోత్సవ సంబరాల్లో భాగంగా మున్సిపల్ కౌన్సిల్ హాల్లో నిర్వహించిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ దంపతులు (25 మందికి) ఉపాధ్యాయులు (25 మందికి) నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి బాపట్ల ఆర్డీఓ రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అక్షర కృషీవలుల అభినందన సత్కార కార్యక్రమంలో పాల్గొనడం తమ అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఉపాధ్యాయులను గౌరవించుకోవడం దేశాన్ని గౌరవించడమేనని భాను ప్రతాప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. పట్టణంలో మునిసిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పురం వెంకట సాంబశివరావు ఆయన సతీమణి సత్యవతి దంపతులను ఉపాధ్యాయులను ఆర్డీవోతో కలిసి మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్ సన్మానించారు. వీరితోపాటు మరో 24 మంది ఉపాధ్యాయ దంపతులు, 25 మంది ఉపాధ్యాయులను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా కార్యదర్శి బివిఎస్ నారాయణ భట్టు, సాదిక్ మాస్టారు, జట్టా శ్రీనివాసరావు, కన్యాకుమారి, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పానకాల వెంకటరాయుడు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-రేపల్లె

పట్టణంలోని విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో అహ్మదీయ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ వారిచే ఈ నెల 6వ తేదీ విద్యార్థులకు, స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జీవిత చరిత్రపై విద్యార్థులకు డిబేటింగ్ పోటీలు నిర్వహించబడునని వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ తాహేర్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులను జనవరి 23న పార్లమెంట్‌లో నిర్వహించే ఈవెంట్‌లో పాల్గొనటానికి నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 82974 49394 నంబరులో సంప్రదించాలని కోరారు.

భూ పరిరక్షణ ప్రభుత్వం బాధ్యత: డిపిఓ

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్: భూ హక్కు-భూ పరిరక్షణ ప్రభుత్వం బాధ్యతగా పని చేస్తుందని డిపిఓ శంకర్‌నాయక్ సూచించారు. ఇంకొల్లు మ్యాప్‌ను పరిశీలించి సూచనలు అందజేశారు. లబ్ధిదారులకు సర్వే నిర్వహించి శాశ్వత భూ హక్కు పట్టాలు అందజేస్తామని వివరించారు. త్వరగా సర్వే పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట పిఎల్‌పేట వెంకట్రావు, ఇఓపిఆర్‌డి ఎ శ్రీనివాసరావు, ఇంకొల్లు గ్రామ కార్యదర్శి డి మోహన్‌బాబు, వైసీపీ నాయకులు ఏజర్ల సైమన్‌బాబు, గ్రామ సచివాలయ, వాలంటీర్లు ఉన్నారు.

జీవో నెం.1ని రద్దు చేయాల్సిందే..

సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో నిరసనలు

అద్దంకిలో జీవో ప్రతులు దహనం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

రోడ్లపై సభలు, ప్రదర్శనలు నిషేదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బ్రిటీష్‌కాలం నాటి చట్టాని జీఓ నెంబర్ 1ను విడుదల చేయడాన్ని నిరశిస్తూ సిపిఎం నగర కమిటి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సాగర్‌హోటల్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అక్కడ జరిగిన కార్యక్రమానికి పార్టీ నగర కార్యదర్శి జి రమేష్ అధ్యక్షత వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం విడుదల చేసిన నల్లచట్టం జిఓ నెంబర్ 1ని వెంటనే రద్దు చేసి, వాక్కు, భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వం ప్రజా ప్రదర్శనలు, సభలపై నిషేదం విదిస్తూ పాటికే 144 సెక్షన్, 30 పోలీసు యాక్ట్ విస్తృతంగా ఉపయోగిస్తుందన్నారు. అధికారంలోకి రాకమునుపు జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలు, సభలు రోడ్లమీద నిర్వహించిన విషయాన్ని మర్చిపోయినట్లు ఉన్నారని ఎద్దేవ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ప్రజా ఉద్యమాలను అణచివేసేందుకు ఈతరహా జిఓలను తీసుకు వచ్చిందని వివరించారు. ఇలాంటి చర్యల వల్ల ప్రజల్లో వ్యతిరేకత తప్పా ప్రజలకు ఒరిగేదిలేదన్నారు. ఎన్ని నిర్భందాలు పెట్టినా కార్మికులు, ఉద్యోగులు వారి హక్కుల కోసం పోరాడుతున్నారని తెలిపారు. ఒకటో తేదిన జీతాల కోసం, కార్మికుల హక్కుల కోసం, సిపిఎస్ రద్దుకోసం పోరాటాలు జరుగుతున్నాయని తెలిపారు. సిపిఎం నగర కార్యదర్శి జి రమేష్ మాట్లాడుతూ ప్రజలు ఇళ్ల స్థలాల కోసం, ఉపాధి కోసం పోరాటాలు చేస్తారని తెలిపారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన ప్రజా వ్యతిరేక జిఓ వల్ల ప్రజా ఉద్యమాలు మరింత పెరుగుతాయే తప్పా ఆగిపోవని గుర్తు చేశారు. ప్రభుత్వం తక్షణం జీఓనెంబర్ 1ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, నగర కమిటి సభ్యులు ఎస్‌డి హుస్సేన్, అత్తింటి శ్రీనివాసులు, శ్రీరామ శ్రీనివాసులు, సిఐటియు నగర అధ్యక్షులు సిహెచ్ రాంబాబు, ఐద్వా నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి: జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని బుధవారం అద్దంకి బస్టాండ్ సెంటర్లో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య మాట్లాడుతూ ఈ జీవోను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రంలోని వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలను కలుపుకొని పెద్దఎత్తున ఆందోళనలను చేపడతామని హెచ్చరించారు. అనంతరం జీవో ప్రతులను దహనం చేసి.. నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కేఎల్‌డి ప్రసాద్, సిపిఎం బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు రాయిని వినోద్‌బాబు, అద్దంకి మండల కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు జి.వెంకట్రావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.ఆదాం, రైతుసంఘం నాయకులు పి.రామాంజనేయులు పాల్గొన్నారు.

చీరాలలో జీవో ప్రతులు దహనం చేస్తున్న నాయకులు

చీరాల: తక్షణమే జీవో నంబర్ ఒకటినిరద్దు చేయాలని సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం పట్టణంలోని స్థానిక గడియారస్థంభం సెంటర్లో సిపిఎం, ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జీవో ఒకటి ప్రతులు దహనం చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి నలతోటి బాబూరావు, పి.కొండయ్య, బలహీన వర్గాల సమాఖ్య నాయకులు గోశాల ఆశీర్వాదం, చీరాల పట్టణాభివద్ధి కమిటీ నాయకులు శీలం రవి, సమాజ్ వాదీ పార్టీ నాయకులు సయ్యద్ బాబు, బహుజన సమాజ్ వాదీ పార్టీ నాయకులు సిర్రా భగత్ సింగ్, పట్టణ పౌరసంఘాల సమాఖ్య నాయకులు డి.నారపరెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు భూదాటి వెంకట్‌కుమార్, బి.సుబ్బారావు, ఐ.వి.ప్రసాద్, కుంచాల రాజాలు, సవనం శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల ద్వారా

ప్రజలకు ఉత్తమ సేవలందించాలి

డిజిటల్ అసిస్టెంట్లతో కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించే బాధ్యత డిజిటల్ అసిస్టెంట్లపై ఉందని కలెక్టర్ కె.విజయకష్ణన్ స్పష్టం చేశారు. సంతమాగులూరు, నగరం మండలాలలోని సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లతో బుధవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. విధి నిర్వహణలో సచివాలయాల సిబ్బంది నిర్లిప్తంగా వ్యవహరించరాదని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలన్నింటిపై కనీసం అవగాహన ఉండాలన్నారు. ప్రభుత్వ సేవలన్నింటినీ ప్రజలకు అందించే బాధ్యత డిజిటల్ అసిస్టెంట్లపై ఉందన్నారు. ప్రపంచదేశాలలో ఎక్కడాలేని విధంగా గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. ప్రజల వద్దకే పరిపాలన వ్యవస్థను తీసుకురావడానికి ప్రభుత్వం కషిచేస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్దేశాన్ని గుర్తించి విధులు నిర్వహించాలన్నారు. విధి నిర్వహణలో మీ బాధ్యతలు, పరిధి తెలుసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలపై సర్వేలు చేయించడం, అర్హులైన వారిని గుర్తించి పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. వారితో దరఖాస్తులు నమోదు చేయించడం విస్మరించరాదన్నారు. ప్రభుత్వం నుంచి జారీచేసే జనన, మరణ, వివాహ, నివాస, కుల ధవీకరణ పత్రాలు సకాలంలో పౌరులకు అందించాలని కలెక్టర్ తెలిపారు. విద్యుత్ బిల్లుల చెల్లింపులు సచివాలయాలలోనే జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని సచివాలయాలలో విద్యుత్ బిల్లులు నమోదు కాకపోవడంపై కలెక్టర్ ఆరాతీశారు. సచివాలయాలలో ఉద్యోగం పొంది ప్రజలకు సేవలందించకుండా ఏమి చేస్తున్నారని పలువురిని నిలదీశారు. మీ పనితీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు రానివ్వద్దన్నారు. పౌరులతో మంచిగా మెలగాలని, మీ పనితీరు మార్చుకుని, మంచిపేరు పొందాలన్నారు. సకాలంలో సచివాలయాలకు చేరాలని, పనివేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. పరిపాలన వ్యవస్థ, ప్రభుత్వ సేవలన్నీ సచివాలయాల ద్వారానే జరుగుతున్నందున నిబద్ధతతో పనిచేయాలని డిజిటల్ అసిస్టెంట్లకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలందించండి

పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పరిశీలిస్తున్న డిఎంహెచ్ఒ

పట్టణ ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్. రాజ్యలక్ష్మి వైద్యాధికారులను ఆదేశించారు. ఒంగోలు నగరం, వెంకటేశ్వర కాలనీలోని డాక్టర్ వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆమె బుధవారం సందర్శించారు. టీకా కార్యక్రమ రిజిస్టర్, టీకాలు నిల్వ ఉంచే శీతల రిఫ్రిజిరేటర్, మందులను పరిశీలించారు. రోజువారీ నివేదికలు పెండింగ్ లేకుండా చూసుకోవలసిన బాధ్యత డేటా ఎంట్రీ ఆపరేటర్‌దని సూచించారు. ప్రతి ఒక్కరూ ముఖ ఛాయాచిత్రం (ఫేస్ రికగ్నేషన్ యాప్) తప్పనిసరిగా రోజుకు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం తప్పనిసరిగా వేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బందితో సమావేశం నిర్వహించారు. జిల్లాలో మాత సేవలు, శిశువులకు అందిస్తున్న సేవల వివరాలను ఆర్.సి.హెచ్. పోర్టల్‌లో నమోదు చేసే విధానంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ మాట్లాడుతూ ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. హై రిస్క్ గర్భిణీల సమాచారాన్ని ఎప్పటికప్పుడు జిల్లా కార్యాలయానికి అందజేయాలన్నారు. శిశువులకు వ్యాధినిరోధిక టీకాలు క్రమం తప్పకుండా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పి.అభిజ్ఞ చంద్రిక, స్టాఫ్ నర్సులు, ఎఎన్ఎంలు, ఆశలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ డాక్టర్ల విభాగం అధ్యక్షులుగా డాక్టర్ బత్తుల

ప్రజాశక్తి-శింగరాయకొండ

అశోక్‌కుమార్‌రెడ్డి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర డాక్టర్ల విభాగం అధ్యక్షులుగా శింగరాయకొండకు చెందిన డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డిని నియమిస్తూ బుధవారం వైసిపి కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి ఇప్పటికే ఒంగోలు పార్లమెంటు వైద్యవిభాగం అధ్యక్షులుగా ఉన్నారు. ఇప్పుడు రాష్ట్రస్థాయిలో డాక్టర్ల విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులయ్యారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి నియమించిన ఈ కమిటీలో డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డికి చోటు దక్కింది. అశోక్‌కుమార్‌రెడ్డి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి మీద ఉన్న అభిమానంతో కాంగ్రెస్ లోకి వెళ్లి ఆ తర్వాత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వెంట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు.

సస్పెండ్ చేశారని మనస్తాపం

బాపట్ల మున్సిపల్ ఉద్యోగి ఆత్మహత్య

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మున్సిపల్ కార్యాలయంలోని పౌరసహాయ కేంద్రంలో విధుల నిర్వహించే ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం జరిగింది. నరసింహారావు(52) బాపట్ల పురపాలక సంఘం కార్యాలయంలో పౌరసహాయ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నాడు. ఇతను వికలాంగుడు. ఈయన తన శాలరీ సర్టిఫికెట్‌పై కమిషనర్ సంతకం ఫోర్జరీ చేసినట్లు గత నెల ఆరోపణలు రావడంతో అతడిని కమిషనర్ సస్పెండ్ చేశారు. దీంతో అప్పటి నుంచి అతను మానసిక ఒత్తిడికి గురయ్యాడు. నరసింహారావు బుధవారం తాను అద్దెకు ఉంటున్న నివాసంలోనే పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

ఒక్క కిలోమీటరూ రోడ్డు వేయలేదు..

నువ్వా మాట్లాడేది.?

- నీ అవినీతి, నీ కొడుకు అవినీతి గురించి ఒంగోలు ప్రజలందరికీ తెలుసు
- వ్యక్తిగత దూషణలు మంచి పద్ధతి కాదు..
- మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్
- 'బకింగ్‌హామ్ కెనాల్ బ్రిడ్జి' వద్ద 'ఇదేం ఖర్మ'

ఇదేం ఖర్మ కార్యక్రమంలో దామచర్ల జనార్ధన్

ప్రజాశక్తి-కొత్తపట్నం

'నీ సొంత లాభం కోసం.. నీ కుటుంబం కోసం రూ.50 కోట్లు పెట్టి పెద్ద విల్లా ప్రాజెక్ట్ కట్టుకుంటున్నావు కదా.. నీ ప్రాజెక్ట్ ముందు కూడా ఒక్క కిలో మీటర్ రోడ్డు వేసుకోలేవు.. నువ్వా నా గురించి మాట్లాడేది.. నేను వదిలేసిన రోడ్డు ముక్కలు కూడా వేయలేని నువ్వు.. నేను చాలా అభివద్ధి చేశా.. అని ఎలా చెప్పుకుంటున్నావు..' అని బాలినేని శ్రీనివాసరెడ్డిని ఉద్దేశించి.. మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆరోపించారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమంలో భాగంగా కొత్తపట్నం మండలంలో గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో రూ.14 కోట్లతో మంజూరు చేసి 80 శాతం పనులు పూర్తి చేసిన బకింక్‌హామ్ కెనాల్ బ్రిడ్జిని నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి చేయనందుకు బ్రిడ్జి వద్ద బుధవారం ఉదయం దామచర్ల జనార్ధన్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా ప్రయాణికులతో కాసేపు మాట్లాడారు. ఆటో డ్రైవర్లు, బస్సు డ్రైవర్లు, కారు డ్రైవర్లకు ఇన్ని రోజులు ఈ రోడ్డులో వాహనాలు నడిపినందుకు వారికి రోజా పూలు అంద జేసి.. ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. దామచర్ల మాట్లాడుతూ 'నేను ఎక్కడ అవినీతి చేశానో నిరూ పించలేవు గానీ.. నా మీద వ్యక్తిగతంగా మాట్లాడ తావు.. ఇది నీకు మంచిపద్ధతి కాదు' అని హెచ్చరించారు. నేను ఏమి చేశానో జీవోలతో సహా చూపిస్తున్నా.. నువ్వు ఏమి చేశావో ప్రజలకు చెప్పు.. అంతేగానీ నా మీద వ్యక్తిగత దూషణలు చేయడం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ద్వారాబాకుల శ్రీనివాసరెడ్డి, వైవి.సుబ్బారావు, జంపాని రామచంద్ర గౌడ్, గెనం సుబ్బారావు, బలగాని వెంకటేశ్వర్లు, నాలం నర్సమ్మ, శ్రీను పాల్గొన్నారు.

జీవో నెం.1 ప్రతులను దహనం చేస్తున్న అశోక్‌రెడ్డి

చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం

పిరికిపంద చర్య: ముత్తుముల

ప్రజాశక్తి-గిద్దలూరు

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం అయిన కుప్పంలో పర్యటించటానికి పర్మిషన్ కావాలని వైసీపీ ప్రభుత్వం అడ్డుకోవటం పిరికిపంద చర్య అని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ శ్రేణులతో కలిసి, నల్ల రిబ్బన్లతో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేసారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.1 ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఏడు సార్లు శాసనసభ్యులుగా గెలుపొందారని, కుప్పం నియోజకవర్గానికి శాసన సభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారని, అటువంటి రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడిని తన నియోజకవర్గంలో పర్యటించకుండా అడ్డుకోవడం అంటే చాలా దుర్మార్గమైన చర్య అని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయటమే అని అన్నారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, కంభం మండల టీడీపీ అధ్యక్షులు తోట శ్రీను, ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.